PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదానికి కథలు, సీరియల్సు, విజ్ఞానానికి వివిధ శీర్షికలు, రంగు రంగులబొమ్మలు పిల్లలను, పెద్దలనురంజింప చేసే 'బాలరంజని' తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 231 - Licenced to post Without prepayment — హైదరాబాదు — శనివారం — 21-9-1985 సంపుటం — 72 — సంచిక: 171 — పుటలు: 8 — వెల: 70 పైసలు ★ HYDERABAD EDITION

అనోలియమ్
కోల్డ్ రబ్
Anoleum

అసెంబ్లీలో ఇం.కాం. ధర్నా; 2గంటలసేపుకార్యక్రమంస్తంభన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 20:

శాసన సభ్యుడు వై. ఎస్. రాజశేఖర రెడ్డితో సహా ఎలాగైనా కాంగ్రెస్ (ఐ) సభ్యులు స్పీకర్ ఆసనం ముందు బైఠాయించి ధర్నా చేయడంతో శాసన సభలో నేడు తీవ్ర గందరగోళం చెలరేగింది. ధర్నా చేస్తున్నవారిని బయటకు వెళ్లమని స్పీకర్ శ్రీ జి. నారాయణరావు మార్షల్స్‌ను సభలోనికి రప్పించారు.

అయితే కొందరు కాంగ్రెసేతర ప్రతిపక్ష నాయకుల జోక్యంతో గందరగోళం సద్దుమణిగింది. స్పీకర్ మార్షల్స్‌ను తిరిగి బయటకు వెళ్లమన్నారు. కాంగ్రెస్(ఐ) సభ్యులు ధర్నా విరమించి తమ స్థానాల్లోకి వెళ్లి కూర్చున్నారు.

ఒక పిటిషనుపై ప్రాజెక్టుకు సంబంధించి శ్రీ రాజశేఖరరెడ్డి తదితర కాంగ్రెస్ (ఐ) సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానానికి స్పీకర్ అనుమతి నిరాకరించిన అంశం ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా గందరగోళం చెలరేగి సుమారు రెండుగంటలసేపు కొనసాగింది. కాంగ్రెస్ (ఐ) సభ్యుల తెలుగుదేశం సభ్యుల మధ్య తీవ్రవాదోపవాదాలు జరిగాయి. కొన్ని సందర్భాలలో ఎవరేమి మాట్లాడుతున్నది. వినిపించలేదు. శ్రీ రాజశేఖర రెడ్డి మాటలను రికార్డులనుంచి తొలగించాలని స్పీకర్ రెండు మూడుసార్లు ఆదేశించారు.

గందరగోళంచెలరేగిన ప్రాజెక్టుపేరుమీద కాని అందుకు సంబంధించిన ప్రాంతం పేరుమీదగాని పత్రికలలో ప్రచురించరాదని పత్రికా పత్రికలంపారని ఆదేశించారు.

శ్రీ రాజశేఖరరెడ్డి తాను ప్రస్తావించిన అంశం గురించి సభలో చర్చ జరగాలని పట్టుబట్టారు. ఆయన వాదనను కొందరు సమర్థించారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ బాగారెడ్డి ఉద్దేశించి బాగారెడ్డిగారు మీ వారిని తీసుకొని వెళ్ళండి అని ఆయన అన్నారు.

శ్రీ బాగారెడ్డితోపాటుకాంగ్రెస్ (ఐ)ఉప నాయకుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు ధర్నాలో పాల్గొనని మరికొందరు కాంగ్రెస్ (ఐ) సభ్యులు ధర్నాను విరమించవలసిందిగా చాలా సేపు ప్రయత్నించారు. అయితే విరమించడానికి వారు తిరస్కరించారు. ప్రశాంత వాతావరణం ఏర్పాటుకుగాను సభను 5 నిముషాలు వాయిదా వేయాలని శ్రీ బాగారెడ్డి చేసిన విజ్ఞప్తిని స్పీకర్ తిరస్కరించారు.

సభ్యులఆందోళనను ఎదుర్కోవలసినపుడు అందరు అర్థం చేసుకొనే అవకాశం కలిగినందువల్ల సభ్యులు ధర్నాను విరమించాలని కొందరు ప్రతిపక్ష నాయకులు కూడా విజ్ఞప్తి చేశారు. ఇందుకు వంబంధించి కాంగ్రెస్ (ఐ) సభ్యులు బలవరుస్తూ సాగర్‌రావు స్పీకర్‌ను కోరగా మాట్లాడడం కొనసాగించాలని ఆయన చెప్పారు.

ఇంతలో శ్రీ రాజశేఖరరెడ్డితో పాటు శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి, శ్రీ నాగిరెడ్డి శ్రీరాంభూపాల్ చౌదరి, శ్రీ రాంభూపాల్ రెడ్డి, శ్రీజె.సి. దివాకర్‌రెడ్డి, శ్రీచెంగారెడ్డి, శ్రీమతికూతురుహేమ్మతదితరసభ్యులుస్పీకర్ ఆసనం ముందుగా కింది భాగంలో బైఠాయింపు ధర్నాచేసారు నినాదాలు చేశారు. వారి నినాదాలు రికార్డులోకి వెళ్ళకూడదని స్పీకర్ ఆదేశించారు. మీద ఇక్కడకు రావద్దు. మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి అని పదేపదే వారిని ఆదేశించారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ బాగారెడ్డిని ఉద్దేశించి బాగారెడ్డిగారు మీ వారిని తీసుకొని వెళ్ళండి అని ఆయన అన్నారు.

శ్రీ బాగారెడ్డితోపాటుకాంగ్రెస్ (ఐ)ఉప నాయకుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు ధర్నాలో పాల్గొనని మరికొందరు కాంగ్రెస్ (ఐ) సభ్యులు ధర్నాను విరమించవలసిందిగా చాలా సేపు ప్రయత్నించారు. అయితే విరమించడానికి వారు తిరస్కరించారు. ప్రశాంత వాతావరణం ఏర్పాటుకుగాను సభను 5 నిముషాలు వాయిదా వేయాలని శ్రీ బాగారెడ్డి చేసిన విజ్ఞప్తిని స్పీకర్ తిరస్కరించారు.

సభ్యులఆందోళనను ఎదుర్కోవలసినపుడు అందరు అర్థం చేసుకొనే అవకాశం కలిగినందువల్ల సభ్యులు ధర్నాను విరమించాలని కొందరు ప్రతిపక్ష నాయకులు కూడా విజ్ఞప్తి చేశారు. ఇందుకు వంబంధించి స్పీకర్ తగురీతిలో హామీ ఇస్తే సభ్యులు అందోళన విరమించుకోడానికి సిద్ధంగా ఉన్నారని సి.పి.ఐ నాయకుడు శ్రీ రాజేశ్వరరావు చెప్పగా ముందుగా వరతులు వద్దు వారి స్థానాల్లోకి వారు వెళ్ళి కూర్చుంటే నా బిర్దియాన్ని ప్రకటిస్తాను అని స్పీకర్ అన్నారు. కాంగ్రెసు సభ్యులు లేచి తమ స్థానాల్లోకి వెళ్ళాలని, అందుకు రెండు నిముషాలపాటు టైం ఇస్తున్నామని ఆయన చెప్పారు. ఆ తర్వాత సభలోకి మార్షల్స్ వచ్చారు.

అయితే సభ్యులను బలవంతంగా బయటకు పంపే పరిస్థితి సభలో రావడానికితాము వ్యతిరేకమని కాంగ్రెసేతర ప్రతిపక్ష నాయకులు అన్నారు.

స్పీకర్ ప్రశాంతంగా వ్యవహరించి ఒక ప్రకటన చేయాలని వారు అన్నారు. తానెప్పుడు ఏ విషయాన్ని సీరియస్‌గా తీసుకోలేదని సభ్యులు తమ స్థానాల్లోకి వెళితే నిర్ణయం ప్రకటిస్తామని శ్రీ నారాయణ రావు అన్నారు. ఆ తర్వాత స్పీకర్ మార్షల్స్‌ను సభ బయటకువంపించివేశారు.

కాంగ్రెసేతర ప్రతిపక్ష నాయకులు కృషిచేసిన మేరకు కాంగ్రెస్ సభ్యులు ధర్నాను విరమించారు. కాబట్టి శేష బోతుందగా తెలుగుదేశం సభ్యులు నిగ్గు నిగ్గు అని అన్నప్పుడు కాంగ్రెస్ సభ్యులు తీవ్రంగా ఆక్షేపిస్తూ మళ్ళీ బైఠాయించారు. అప్పటివరకు ధర్నాలో పాల్గొనని మిగతా కాంగ్రెస్ సభ్యులు కూడా తమ పాత్రి ధర్నాలో పాల్గొన్నారు. అయితే కాంగ్రెసేతర ప్రతిపక్ష నాయకులతో పాటు అధికార పక్షం సభ్యుడు శ్రీ వద్దే రంగారావు కూడా ధర్నా చేస్తున్నవారికి సభ్యులు చెప్పి విరమించవలసిందిగా కోరారు.

సభ్యులు తమ స్థానాల్లోకి వెళ్ళిన తర్వాత స్పీకర్ ఒక ప్రకటన చేశారు.

స్పీకర్ ఆదేశంపై మార్షల్స్ రాక: ప్రతిపక్షాల జోక్యంపై ఉపసంహరణ

కూడా ఇందుకు తమకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు వారి పిటిషనుదారులు శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి ప్రకటించారు.

సభ్యులుతీసుకోవలసినచర్య జరపాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ బాగారెడ్డి కూడా విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత స్పీకర్ ఏకాంతంలోని మరో అంశంచేపట్టి 304 నిబంధన కింద ఇచ్చిన నోటీసుపై మాట్లాడాలని బి.జె.పి నాయకుడు శ్రీ సి. హెచ్. విద్యాసాగర్‌రావును కోరారు. అప్పుడు శ్రీ రాజశేఖర్‌రెడ్డి తదితర సభ్యులు లేచి నిలబడి స్పీకర్‌దృష్టి నాకర్షించడానికి ప్రయత్నించారు. సభ్యులు లేచిగిస్తున్న అంతరాయంవల్ల తాము మాట్లాడలేకపోతున్నామని సభలో ప్రశాంత వాతావరణం చూడాలని శ్రీ విద్యా సాగర్‌రావు స్పీకర్‌ను కోరగా మాట్లాడడం కొనసాగించాలని ఆయన చెప్పారు.

ఇంతలో శ్రీ రాజశేఖరరెడ్డితో పాటు శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి, శ్రీ నాగిరెడ్డి శ్రీరాంభూపాల్ చౌదరి, శ్రీ రాంభూపాల్ రెడ్డి, శ్రీజె.సి. దివాకర్‌రెడ్డి, శ్రీచెంగారెడ్డి, శ్రీమతికూతురుహేమ్మతదితరసభ్యులుస్పీకర్ ఆసనం ముందుగా కింది భాగంలో బైఠాయింపు ధర్నాచేసారు నినాదాలు చేశారు. వారి నినాదాలు రికార్డులోకి వెళ్ళకూడదని స్పీకర్ ఆదేశించారు. మీద ఇక్కడకు రావద్దు. మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి అని పదేపదే వారిని ఆదేశించారు.

మీ మాటలు ఇవాళ తీయగా వున్నాయి - చక్కెర పరిశ్రమ పదస్సు నుండి వస్తున్నారా?

'సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటాం': ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 20:

రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి ప్రస్తుతం పెట్టుకున్న దరఖాస్తులపై సుప్రీం కోర్టు ఇచ్చేతీర్పుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడు శాసనసభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయంపై ఆయన ఒక ప్రకటన చేశారు. సుప్రీంకోర్టు తీర్పు అమలుకు సంబంధించి ఈనెల 16 వ తేదీన తాము చేసిన ప్రకటనపై సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను తాము విన్నామని, తీర్పు అంశాలను జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం సీనియర్ న్యాయ నిపుణుల సంహాలోచనకు దరఖాస్తు పెట్టుకున్నామని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రయోజనాలదృష్ట్యా ఈతీర్పును తీసుకున్నామని కోర్టుఇచ్చే తీర్పును అమలు చేస్తామని ఆయన చెప్పారు

తెలుగుగంగపై 23 నసమావేశం : స్పీకర్ ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబరు 20:

తెలుగుగంగ ప్రాజెక్టుమీద చర్చించేందుకు ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు పాల్గొనే ఒక సమావేశాన్ని ఈ నెల 23వ తేదీన తమ చాంబర్స్‌లో ఏర్పాటు చేస్తున్నామని స్పీకర్ శ్రీ జి. నారాయణరావు నేడు శాసన సభలో ప్రకటించారు.

నగరి ఘర్షణపై హోం మంత్రి వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 20:

జూలై 31వ తేదీన చిత్తూరు జిల్లా నగరి పట్టణంలో పోలీసుల అప్రమత్తత వల్ల కాంగ్రెస్ (ఐ) తెలుగుదేశం కార్యకర్తల మధ్య ఘర్షణ నివారికంచబడిందని హోంశాఖ మంత్రి శ్రీ వసంతనాగేశ్వరరావు శుక్రవారం ఉదయం శాసన సభలో చెప్పారు.

శ్రీయుతులు ఆర్. చెంగారెడ్డి, సి.హెచ్. జయరాంబాబు, ఎన్. కృష్ణ, ఎం. రామిరెడ్డి, శ్రీమతి జి. కుసుమకుమారి (ఇం.కాం) అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు శ్రీ నాగేశ్వరరావు జవాబిస్తూ ఆ రోజు ఈరేగింపు జరుపుతున్న వారిపై సంఘవిద్రోహ శక్తులు రాళ్లు విసిరి కాల్పుల్ విషయం వాస్తవం కాదని అన్నారు.

ఈప్రశ్న సందర్భంగా కాంగ్రెస్(ఐ) సభ్యుడు శ్రీ ఆర్. చెంగారెడ్డికి విద్యామంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడు, ప్రభుత్వ విప్ శ్రీ టి. సీతారాంతో వాగ్వివాదం జరిగింది. విద్యామంత్రి ప్రోద్బలంతోనే దుండగులు కాంగ్రెస్ (ఐ) పార్టీ ఈరేగింపును విచ్ఛిన్నంచేయడానికి యత్నించారని, తమ జీపును పాడు చేశారని శ్రీ చెంగారెడ్డి చెప్పారు.

హోంమంత్రి సమాధానం వాస్తవ విరుద్ధంగా వుందని ఆరోజు కాంగ్రెస్ (ఐ) పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పిలుపు యిచ్చిందని 2 వేల మంది మహిళలు ఇతరులతో ఈరేగింపు జరపగా దానిని భగ్నం చేయడానికి తె. దే. కార్యకర్తలు యిత్నించిన సంఘటనకు తాము ప్రత్యక్ష సాక్షులమని శ్రీ చెంగారెడ్డి తెల్పారు.

గుంటూరులో ఆ రోజు దుకాణాలు మూయిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలపై తె. దే. పార్టీ వారు రాళ్లదుర్వారని పోలీసులు లాఠీచార్జీ చేశారనిబంద్‌విఫలం చేయడానికి పోలీసులు తె.దే. ఏజెంట్లుగా వ్యవహరించారని శ్రీ సి.హెచ్. జయరాంబాబు (ఇం.కాం) ఆరోపించారు.

గుంటూరు సంఘటన వివరాలు తమ వద్దలేవని మంత్రి శ్రీ నాగేశ్వరరావు అన్నారు. నగరిలో కాంగ్రెస్(ఐ)వారు ఈరెగింపులు జరపబోమనిచెప్పి, ఊరేగింపు తీశారనీ, వాంగైడు చోట్ల ఘర్షణలు జరగా, పోలీసులు జోక్యం చేసుకొని నివారించారనిమంత్రితెలిపారు.

బంద్ విఫలంచేయడానికి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ యత్నించాయని, ఈ సంఘటనపై నిష్పాక్షిక విచారణ జరపాలని డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి చేసిన సూచనను హోం మంత్రి తిరస్కరించారు.

నగరి సంఘటనలో 19 మంది కాంగ్రెస్ వారికి ఏడుగురు తెలుగుదేశం పార్టీవారికి కొంతమంది పోలీసులకు కూడా రాళ్లు దెబ్బల సంఘటనలవల్ల గాయాలయ్యాయని మంత్రి శ్రీ నాగేశ్వర రావు చెప్పారు.

ముఖ్యమంత్రి తిరుపతి పర్యటన

హైదరాబాదు, సెప్టెంబర్ 20:

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు 21వ తేదీ ఉదయంబయలుదేరి తిరుపతి వెళ్ళి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొని, 22వ తేదీ మధ్యాహ్నం హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఫ్రాన్సు రక్షణ మంత్రి రాజీనామా

పారిస్, సెప్టెంబరు 20

ఫ్రాన్సు రక్షణ మంత్రి శ్రీ చార్లెస్ హెర్ను, సీక్రెట్ సర్వీస్ అధిపతి అడ్మిరల్ పియరీలాంబ్రే తమ పదవులకు రాజీనామా యిచ్చారు.

మురళీధరరావు కమిషన్ సిఫార్సులు: మంత్రి హామీ

వెనుకబడిన తరగతులకు సంబంధించి మురళీధరరావు కమిషన్ చేసిన సిఫార్సులను కూలంకషంగా పరిశీలించిన అనంతరం త్వరలో సభకు సమర్పిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి తీమ ప్రతిభారతి నేడు శాసనసభలో తెలిపారు.

ఎక్కువ సిఫార్సులు ఉన్నందువల్ల పరిశీలన చేయడానికి వ్యవధి అవసరమవుతుందని అది ముగియగానే సభలో పెడతామని సాంఘిక సంక్షేమ శాఖ వద్దపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ అమె చెప్పారు.

ఈ సిఫార్సులను సమర్పించి దాదాపు ఒకటిన్నర సంవత్సరాలయిందని పరిశీలన పూర్తిచేయడానికి ఇచ్చినమైన తేదీని ప్రకటించాలని కాంగ్రెస్ (ఐ) ఉపనాయకుడు శ్రీ కె. ప్రభాకరరావు కోరగా అమె ఈ విధంగా చెప్పారు.

ఎస్.ఎస్.టి.సి.లకుతిరిగ్రేడ్వస్తలఅమలు విషయం గురించి చర్చపేషించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో అధికారుల కమిటీని నియమించామని అమె తెలిపారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటు

7వ పంచవర్ష ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో 882 విద్యుత్ సబ్ స్టేషన్‌లు నెలకొల్పడానికి సంబర్పించినట్లు ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి శ్రీ ఏ మహేంద్రనాథ్, శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (ఇం.కాం) అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

1986 నాటికి రాష్ట్రంలో విద్యుత్ కోరత ఏర్పడుతుందని కావున రాయలసీమలోని ముద్దనూరు దర్శల్ కేంద్రం మణుగూడు సూపర్ దర్శల్ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వ అమోదం సంపాదించడానికి అఖిలపక్ష ప్రతినిధి వర్గాన్ని ఢిల్లీకి రాయదారం పంపాలని శ్రీ రాంభూపాల్ చౌదరి సూచించారు.

కానిస్టేబుల్ ఆత్మహత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబరు 20:

స్థానిక అంబర్‌పేట ఏమీఎంలోని పెక్కోపేట్‌లో ఒక పోలీసు కానిస్టేబుల్ ఆత్మహత్య చేసికొని చనిపోయాడు.

బాబయ్య అనే ఈ కానిస్టేబుల్ ఆత్మహత్యకు గల కారణమేమిటో ఇంతవరకు తెలియరాలేదు. భార్యతోటి భార్య, ఏడుగురు పిల్లలు వున్నారు. గాంధీనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

సియాచిన్‌లో భారత్-పాక్ పోరాటం

శ్రీనగర్, సెప్టెంబరు 20

హృదయవిదారకమైన సియాచిన్ గ్లేసియర్ ప్రాంతంలో గత నాలుగు రోజులుగా భారత, పాకిస్తాన్ సైనికుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. పరిస్థితి ఇదువరకటి కొందరు చనిపోవడమో గాయపడటమో జరిగింది.

పాకిస్తాను దాడిని భారత దళాలు తిప్పికొట్టాయి. భారత విమానాలుకూడా ఈ పర్యంలో పాల్గొన్నాయి. పీవియర్ సైనిక విమాన బలాధికారులు నేడు సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని సందర్శించారు.

బిలాపాండ్, సియాకనమవద్ద వున్న భారత సైనికులను అక్కడునుండి తొలగించేందుకు పాకిస్తాన్ స్పెషల్ సర్వీస్ బృందం సవదారిదళం ప్రయత్నించాయి. ఈసందర్భంగా పాకిస్తానీ విమానాలుకూడా దాడి జరిపాయి.

అప్రాంతంలోని భారత చౌకీలన్నిటిపై పాకిస్తానీలు ఏకకాలంలో కాల్పులు జరిపారు.

మంచునుంచి సముద్రానికి సాహసయాత్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:

రేపు ఏంది కన్యాకుమారికి మోటారు సైకిళ్ళపై వెళ్తున్న భారత విమాన దళానికి చెందిన నలుగురు వ్యక్తులు కొండలు, గుట్టలు ఎగాడులు, జలమయమైన ప్రాంతాలు దాటుకుని రాజధాని చేరుకున్నారు.

మంచు ప్రాంతాలనుండి సముద్ర ప్రాంతాలవరకు జరుగుతున్న ఈ "స్కూటరీ" యాత్ర సెప్టెంబరు 12న ప్రారంభమైంది. ఎయిర్ మార్షల్ నేకీ లేలో ఈ యాత్రకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ యాత్రలో 5600 కిలోమీటర్లప్రయాణం చేస్తారు.

మేము మనోహరమైన పర్వతాలను చూశాం ఇప్పుడు మనస్సును పరవశింపచేసే సముద్రాలను చూడాలని తహతహ లాడుతున్నాం" అని ఈ బృందం వాయుకుడు వింగ్ కమాండర్ బిడ్వా విలేకరులకు చెప్పారు.

వారు రాళ్ళలో నిండిన యిరుకైన కనుమల గుండా ప్రయాణం చేశారు. 18683 అడుగుల ఎత్తున ఉన్న ఖండుంగ్లా కనుమను, వతులా (14 వేల అడుగులు), పంకుల, తోజలా (రెండిటి ఎత్తు 13 వేల అడుగులు) కనుమలను వారు సందర్శించారు. ఈ కనుమలు జమ్మూ - కాశ్మీర్, పంజాబు, హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌లలో ఉన్నాయి.

వీరి యాత్రకు మొత్తం 21 రోజులు పడుతుంది జయపూర్ నుండి ఈ బృందం ఉదయపూర్, అహ్మదాబాదు బొంబాయి, మంగళూరు, కొచ్చిన్, త్రివేంద్రం, అక్కడనుండి కన్యాకుమారి వెళ్తుంది.

తీరం దాటిన తుఫాను;

బాలాసోర్, సెప్టెంబరు 20

బంగాళా ఖాతంలో ఏర్పడిన తుఫాను ఉధృతమై వాయవ్యంగా ఏయ వించి ఒరిస్సా కోస్తా దాటింది.

8 పడవలలో చేపలు పట్టడానికి వెళ్ళిన 18 మంది జెత్తలు గల్లంతయ్యారని పరదీప్‌లో తెలిసింది. అక్కడగంటకు 90 కి.మీ. వేగంతో తుఫాను గాలు లు వీచాయి 2 మీటర్ల ఎత్తునఉప్పెనవచ్చింది.

మున్సిపాలిటీల రద్దు ఆలోచన లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 20:

మున్సిపాలిటీలను రద్దుచేసే ఆలోచన ప్రభుత్వానికి ఇంతవరకు రాలేదని పురపాలక శాఖమంత్రి శ్రీ కె. కళావెంకటావు నేటి రాత్రి విధానసభలో స్పష్టం చేశారు.

పట్టణాభివృద్ధి పద్దుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ కళావెంకట్రావు పై విధంగా వివరించారు. ఆ టి పల కొన్ని పత్రికలలో మున్సిపాలిటీలను రద్దుచేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు వ్రాసిన వార్తలను అయన ఖండిస్తూ. వాటిలో ఎంతమాత్రం వాస్తవం లేదని చెప్పారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి విజయనగరం, గుడివాడ, నెల్లూరు మున్సిపాలిటీలు కొన్ని అవసరమైన పనులకు సాల్పడటంవల్ల ప్రభుత్వం వాటిని రద్దుచేసినందుకు పురపాలకశాఖ మంత్రి తెలిపారు.

హుసేన్‌సాగర్‌లో నీటిమట్టం చాలా వరకు తగ్గిందనీ, మండీలలో మాత్రం నీటిమట్టం యథాతథంగానే వున్నదని మంత్రి శ్రీ రావు దీజెపి సభ్యుడు శ్రీ బద్దంబాల్‌రెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

"తెలుగుదేశం పార్టీవారు పర్యటన(ప్రజా)రాజ్యం అన్నారు. మళ్లా మున్సిపల్ కార్పొరేషన్‌కి ఎలక్షన్లు నడిపించలే.... కనీసం మున్సిపల్ అడ్మినిస్ట్రేటర్ అయినా పెట్టరు. అని మజ్లిస్ పార్టీకి చెందిన శ్రీ అమానుల్లా ఖాన్ ప్రశ్నించారు. త్వరలోనే కార్పొరేషన్ ఎన్నికలు జరుపుతామనీ, అధ్యయనానికి కమిటీ విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

శ్రీయుతులు బుద్ధయ్య చౌదరి, ఇంద్రసేనారెడ్డి, నరేంద్రప్రభృతులు దీనికి సంబంధమైన చర్చలో పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు పునర్వ్యవస్థీకరణ :

కొద్దిరోజుల క్రితమే హౌసింగ్ బోర్డును పునర్వ్యవస్థీకరించడంజరిగిందనీ త్వరలోనే ఈ విషయాన్ని వెల్లడించే ప్రభుత్వ ఉత్తర్వులు కూడ జారీ అవుతాయని దేవాదాయ,గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ ఎన్. యతిరాజారావు తెలిపారు.

బడ్జెట్‌లో గృహనిర్మాణానికి సంబంధించిన పద్దుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ యతిరాజారావు సెప్టెంబరు 4వ తేదీలు చర్చతో ఈ చర్చను తీసుకున్నామని చెప్పారు.

బలహీనవర్గాల వారికోసం గృహ నిర్మాణ పథకాన్ని అప్పటి ప్రభుత్వం 1972లో చేపట్టిందనీ; అప్పటినుంచి 1978 దాకా ప్రభుత్వం 90,820 గృహాలనుబలహీనవర్గాలవారికోసం నిర్మించిందని శ్రీ యతిరాజారావు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన లాగాయతు అవర్గాల వారి కోసం 2 71,860 గృహాలను నిర్మించడం జరిగిందని అయన తెలిపారు.

అట్టడుగువున్న బలహీనవర్గాల వారికోసం 1 లక్ష 45వేల ఇళ్ళను నిర్మించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నదని, 266 ప్రాంతాల్లో తామింకా 1లక్ష 88వేల ఇళ్ళను నిర్మించే యోచనలో వున్నట్లు అయన తెలిపారు.

ప్రస్తుతంవున్న అడవేం రూపాయల ఇంటికి ఎనిమిదివేలు, తొమ్మిది వేల ఇంటికి 12వేలు చెల్లించమని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు "హడ్కో"కు ఉత్తరం రాశారని అయన తెలిపారు.

హౌసింగ్ బోర్డుకు ఇప్పటి వరకు 87,7700 దరఖాస్తులు వచ్చాయనీ, ఒక్క కూకట్‌పల్లి ప్రాంతానికే 16176 దరఖాస్తులు వచ్చాయని అయన వెల్కొన్నారు.

అధికార వికేంద్రీకరణ ద్వారా ప్రజలందరికీ ఉపయోగపడటానికే తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని గతంలోని మంజూరు విధానం ద్వారానే జిల్లా పరిషత్‌లకు పదిలక్షల దాకా స్వయంగా ఖర్చు పెట్టే అధికారాన్ని ప్రభుత్వం కల్పించిందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ కరణం రామచంద్ర రావు తెలిపారు.

రాష్ట్ర రాజధానిలోని సెక్రెటేరియట్ ద్వారా ప్రజలు ఎలాటి లాభాన్నిపొందుతున్నారో, అలాటి అవకాశాలను మండల కేంద్రాల్లో కూడా కల్పించేందుకు "మినీ సెక్రెటేరియట్" లను నెలకొల్పుతామని శ్రీ కరణం చెప్పారు.

సాధ్యమైనంత త్వరలోనే వరంగల్ జిల్లా పరిషత్‌కు ఎన్నికలు జరుపుతామని అయన బిజెపికి చెందిన శ్రీ నరేంద్రలో చెప్పారు.

అంతకు ముందు కాంగ్రెస్ (ఐ)కి చెందిన శ్రీ ఎం. సత్యనారాయణరెడ్డి చర్చను ప్రారంభించారు. చిన్న చిన్న గ్రామ పంచాయతులలో పన్నుల వసూలు కార్యక్రమం సరిగా కొనసాగటంలేదని అయన విమర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ, విముక్తి పథకాల కార్యక్రమం సరిగా జరగటంలేదని కూడ అయన విమర్శించారు.

సమితులకున్న అధికాధికారాలనుతొలగించి ప్రణాళికాబద్ధంకు అన్ని అధికారాలు కల్పించటం సబబుకాదని అయన సూచించారు.

గృహనిర్మాణ పథకాల నిర్వహణ ఎలా కొనసాగుతున్నదో పర్యవేక్షించటానికి ఒక విచారణ కమిటీవేయాలని సి.పి.ఎం.కు చెందిన శ్రీ జక్కావెంకయ్య చెప్పారు. సర్వశ్రీదనుమోలు వెంకట్రావు, బుద్ధయ్య చౌదరి, బద్దం బాల్‌రెడ్డి, ఎం. బాలకృష్ణ, వై. నారాయణస్వామి, పక్కీరప్ప, అప్పల నర్సింహరాజు, నరేంద్ర, ఇంద్రసేనారెడ్డి ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

4కోట్ల యువకులకు ఉద్యోగాలు: రాజీవ్

చండీఘర్, సెప్టెంబరు 20:

7వ పంచవర్ష ప్రణాళికలో 4 కోట్ల యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతాయి. ప్రణాళికాంతానికి పేదలలో వాల్గవవంతు మాత్రమే దారిద్ర్యరేఖకు క్రిందుగా వుంటారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు కావలసినంతవిద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది. మహిళలు, హరిజనులు, వెనుకబడిన తరగతులు, యువకుల అభ్యున్నతికి ప్రత్యేకించి శ్రద్ధవహించడం జరుగుతుందని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి అన్నారు.

పంజాబ్‌లో మూడవవిడత ఎన్నికల ప్రచార సభలలో మాట్లాడుతూ ఆయన ఇంకాయిలా అన్నారు.

"పంజాబ్ ఒప్పందం రాష్ట్రీ ఉద్రిక్త వాతావరణంలో సర్వరిమాద్దు తెచ్చింది ఎన్నికలతో జరిగివుండవలసిన ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించగలుగుతోంది. ప్రజాప్రభుత్వం పునరుద్ధరణకు మార్గం సుగమం అవుతోంది.

"ఉగ్రవాదులు దేశం వెలుపలివారు. వారి కార్యకలాపాలు దేశాన్ని అస్థిరత్వం పాలు చేసేందుకు జరిగిన కుట్రలో భాగమే. పరిహద్దులకు అవతలనుండి వస్తున్న ఉగ్రవాదులు భారతీయులా కాదా? అని చూడవలసివుంది. పొరుగాటి వెంట్రుకలు, గడ్డాలువున్న వీరిని గట్టిగా అరికట్టగల ప్రభుత్వమేదో ప్రజలే నిర్ణయించవలసివుంది.

కాంగ్రెసును అధికారానికి తెస్తే పంజాబ్ ఒప్పందమును క్రమబద్ధంగా అమలు జరుపుతాం. 7వ పంచవర్ష ప్రణాళికలో పంజాబ్‌కు అదనంగా 160 కోట్లు కేటాయించాం.

7వ ప్రణాళికలో 3.9 కోట్ల నిరుద్యోగులు వుంటారు. అనుకుంటే 4 కోట్ల ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుంది. విద్యుత్ కొరత వుండదు.

ఏ యితర పార్టీలోనూ కాంగ్రెసు (ఐ)కి ఎన్నికల పొత్తులేదు. పంజాబ్ ఎన్నికలలో మా పార్టీ గెలిచి తీరుతుంది రాష్ట్రంలో స్థిరత్వాన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఫారం నెం. - 5ఏ
భూసేకరణ ధృవీకరణ

గవర్నమెంట్ మెమొరాండం నెం. 2933LAR(1)/84-1-తేదీ:4-1-84.

భూసేకరణ చట్టము 6వ సెక్షన్ అనుసరించి ఈ క్రింద షెడ్యూలులో చూపబడిన విస్తీర్ణము గాని అంతకు కొంచెము ఎక్కువగాని తక్కువ గాని భూమి ప్రజోపయోగ నిమిత్తము అనగా డి.టి.యం. 15 కూ 7-యలో ఉపకాలువ కిలోమీటరూ 0.000 నుండి 3.400 వరకు నిర్మాణార్థం అవసరమైనదని అంధ్రప్రదేశ్ గవర్నరుగారు ధృవీకరిస్తు సెక్షన్ 3, 7 ల క్రింద ప్రత్యేక ఉపకలెక్టరు. భూ సేకరణాధికారి భూసేకరణ విభాగము (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు) హుజూరాబాదు గారిని అధికారాలను నిర్వహించుటకు నియమించుచు పరదు భూమిని సేకరించుటకు ఆదేశించియున్నారు. భూసేకరణ చట్టము లోని 9 (1) సెక్షన్ నోటీసులో చూపబడిన భూములకు సెక్షన్ 17 (1) (2) క్రింద పరదు నోటీసు ప్రకటించిన 15 రోజులు గడిచిన తదుపరి స్వాధీనము చేసుకొనవచ్చునని కూడ అంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆదేశించియున్నారు. పరదు భూమియొక్క ప్లాను ప్రత్యేక ఉపకలెక్టరు, భూసేకరణ విభాగము (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు) హుజూరాబాదు వారి కార్యాలయములో ఉంచబడినది. కార్యాలయపు పనిరోజులలో దానిని పరిశీలించి కొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కరీంనగర్ తాలూకా : హుజూరాబాదు గ్రామము : పోతారెడ్డి పేట, వీంధేవరపల్లి, మేట్‌పల్లి, లేతిగల్

భూమి యొక్క వివరణ మాగాణి/మెట్ట	సర్వే నెం.	పట్టాదారు లేక అనుభవదారు పేరు	సుమారు విస్తీర్ణము	సాగు భూమి లేక బంజరు భూమి
		పోతారెడ్డిపేట గ్రామము		
మెట్ట	48	పింగిలి పుల్లారెడ్డి	0-39	సాగుభూమి
"	63	నాగలింగము	0-07	"
		కోడూరి పాపయ్య		
		పెద ముత్యాల వీరయ్య		
		జెడం పాపయ్య		
		ముత్తి లింగయ్య		
		కంకణాల రామయ్య		
		" ఓదయ్య		
		" చిన్న రాజయ్య		
"	64	చిట్టు రాములు		
"	68	శంకరయ్య	1-02	"
		కామని అంజనేయులు		
		" రాంచంద్రం		
		" శంకరయ్య		
		" పాపయ్య		
	65	చిట్టు రాములు	0-27	
"	66	కొండూరి పాపయ్య	0-04	"
		జెడం పాపయ్య		
		ముత్తి లింగం		
		పెద పాపయ్య		
		కిల్లాల మల్లయ్య		
		పెద ముత్యాల వీరయ్య		
		కడిరి వీరపల్లి.		
		నాగులు		
		కొండూరి శంకరయ్య		
		" వీరయ్య		
		నెరోల్ల ఈశాలు		
		" మల్లయ్య		
"	87	గాజి బాలయం	0-30	"
		" రామయ్య		
		జూపాక ముత్తి లింగం		
		" జయలింగం		
		" ఈశ్వరయ్య		
		" ప్రభాకర్‌స్వామి		
		" మందరమూర్తి		
		" నరేంద్ర స్వామి		
		" మధుసూధన్		
		" నారాయణ		
		" బ్రహ్మయ్య.		
"	88	బి. కిషన్ రావు	0-01	
"	89	కొండూరి నాగయ్య		"
		మాటూరి వీరయ్య		
		పింగిలి రంగారెడ్డి		
		తుట్టి వీరయ్య		
		చల్లబోయిన పోచమ్మ		
		మాటూరి ముత్యాల వీరయ్య		
		" రాజమౌళి		
		" లింగమూర్తి		
		పింగిలి సోమారెడ్డి		
		" రమణారెడ్డి		
		తూట్టు అగయ్య		
"	90	బి. కిషన్ రావు	0-15	"
		పింగిల్ రాంరెడ్డి		
		" రమణారెడ్డి		
		" రంగారెడ్డి		
		తుట్టు వీరయ్య		
		కొండూరి నాగయ్య		
		తుట్టు అగయ్య		
		కొండూరి శంకరయ్య		
		మెట్‌పల్లి గ్రామము		
మెట్ట	121	గొట్టుముక్కుల కొనారావు	1-03	సాగుభూమి
		" వీరనారాయణరావు		
		" కేశవరావు		
		" పాపారావు		
"		" రాంరావు		
		" శ్రీ రామారావు		
		" వెంకటరావు		
"	123	గొట్టుముక్కుల మాధవరావు	0-01	"
		" గోపాల్‌రావు		
		" కేశవరావు		
		" సత్యనారాయణ		
"	128	బోయినపల్లి కిషన్ రావు	0-36	"
		మాసాని మాధవరావు		
"	129	గొట్టుముక్కల తిరుపతిరావు	0-26	"
		" గోపాల్‌రావు		
		" సరోజ, రేణు		
		మొత్తం	2-26	
		జేరీగల్ గ్రామము		
"	479	గొట్టుకుల సత్యనారాయణరావు	0-06	"
		" కోనారావు		
		" గోపాల్‌రావు		
		" చిలకమ్మ		
"	480	.....డిటో.....	0-32	"
"	506	దొట్టుముక్కుల రాంచెందర్‌రావు	0-02	"
"	510	" రాంచెందర్‌రావు	0-10	"
		" సీతారారావు		
		" సత్యనారాయణరావు		
		" వేణుగోపాల్‌రావు		
"	518	మర్రి శివకయ్య	0-26	"
		గూని వెంకటయ్య		
		గొట్టుముక్కుల వెంకటరావు		
		" వేణుగోపాల్‌రావు		
		" సత్యనారాయణరావు		
		" రాంచెందర్‌రావు.		
"	519	గొట్టుముక్కుల కిషన్‌రావు	0.06	"
"	520	.....డిటో.....	0-30	"
"	521	గొట్టుముక్కుల రాగోపాల్‌రావు	0-05	"
		" వెంకటరావు		
		" రాంచెందర్‌రావు		
"	522	గొట్టుముక్కుల రాంచెందర్‌రావు	0-15	"
		" వెంకటరావు		
		" దుర్కాకర్‌రావు		
"	527	" గోపాల్‌రావు	0-12	"
"	530	" చిలకమ్మ	0-13	"
"		"		
"	5[illegible]0	యెలుగు కిషన్‌రెడ్డి	0-10	"
		" యాదిందర్‌రెడ్డి		
"	536	బైకపు యెల్లయ్య	0.07	"
		" బంటిలింగము		
		" మల్లేశం		
		మొత్తము	4-14	
		మొత్తము వెరసి	11-33	ఎకరములు

నం॥ ప్రభుత్వ కార్యదర్శి.
పీఠి పాడుదలశాఖ, ప్రాజెక్టు విభాగము

DIPR No. 25/1/Adl/12/85 ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఫారం నెం. 5- ఏ
భూసేకరణ ధృవీకరణ

Govt. Memo. No. 2683/LAR (1)/84-1 D. 30-1-85

భూసేకరణ చట్టము 6 వ సెక్షన్ నిబంధనలు అనుసరించి ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన విస్తీర్ణముగాని (ఎ7-31)అంతకు కొంచెము ఎక్కువగాని, తక్కువగాని భూమి ప్రజోపయోగ నిమిత్తం అనగా డి.టి.యం. 13నకు 7-అర్ ఉప కాలువ కిలోమీటరు 0.000 నుండి 2.350 వరకు నిర్మాణార్థం అవసరమైయున్నదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ధృవీకరిస్తూ సెక్షన్ 3, 7 క్రింద ప్రత్యేక ఉప కలెక్టరు (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు) భూసేకరణ విభాగం హుజూరాబాద్ గారిని కలెక్టరుగారి అధికారములను నిర్వహించుటకు నియమించుచు పరదు భూమిని సేకరించుటకు ఆదేశించియున్నారు. భూసేకరణ చట్టములోని 9 (1) సెక్షన్ నోటీసులో భూములను 17వ సెక్షన్‌లోని (1)(2)నబి సెక్షన్‌లక్రింద పరదు నోటీసు ప్రకటించిన (15) రోజులు గడిచిన తదుపరి స్వాధీనము చేసుకొనవచ్చునని గూడా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆదేశించియున్నారు. పరదు భూమి యొక్క ప్లాను ప్రత్యేక ఉపకలెక్టరు. (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు) భూసేకరణ విభాగం హుజూరాబాదు వారి కార్యాలయములో వుంచబడినది. కార్యాలయపు పనిరోజులలో దానిని పరిశీలించుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కరీంనగరము శేకవపట్నం రెవెన్యూమండల్, గ్రామము : మొలంగూర్ /మెట్‌పల్లి

భూమి యొక్క వివరము మాగాణి/మెట్ట	సర్వే నెంబరు	పట్టాదారు పేరు అనుభవదారు	సుమారు విస్తీర్ణం	సాగుభూమా లేక బంజరు భూమా
1	2	3	4	5
		మొలంగూర్, హుజురాబాద్ తాలూకా		
మెట్ట	247	నరహరి రాజిరెడ్డి వ: వెంకటరెడ్డి	0-16	సాగుభూమి
"	341	తుమ్మ రాందాసు, చిదుర లస్మయ్య, తుమ్మ దానయ్య రాజయ్య, కొమురయ్య, గాజుల రాజయ్య, రఘుపతి నర్సియ్య, చిదుర కనకయ్య మల్లయ్య	0-24	"
"	332	పుల్ల రాజయ్య, మరాటి చంద్రయ్య, గాజుల అంకూసు, మీరాసాహెబ్, మచ్చయ్య	0-03	"
"	339	యూసుఫుద్దీన్, బదరొద్దీన్ దాపరిపు లింగయ్య	0-02	"
"	334	యూసుఫుద్దీన్, ఇద్‌రోద్దీన్ మీసా మల్లయ్య, చేరాలు	0-15	"
"	331	కల్లూరి రాజయ్య, ఎల్లయ్య సయ్యద్ రసూల్, సిరాజుద్దీన్, పఖీరుద్దీన్	0-06	"
"	330	పూదరి బొందయ్య, రాజయ్య, అగయ్య	0-14	"
"	329	పూదరి బొందయ్య వడ్ల ముత్తయ్య	0-03	"
ఖుష్కి	307	ఓదేలు, లింగయ్య, రాజయ్య	0-32	"
"	306	రెమిడి రఘుపతిరెడ్డి, చంద్రయ్య, అగమ్మ, పల్లె పెదిపాపయ్య, మోహన్‌రెడ్డి	0-09	"
"	266	అన్నాది రాపయ్య, వెంకయ్య, అన్నాది రాజయ్య మోహన్ రెడ్డి	0-12	"
"	271	మాదాడి కనకయ్య రేమిడి అగమ్మ, రాజిరెడ్డి, అయిలయ్య, కొమురయ్య	1-05	"
"	272	రేమిడి చంద్రయ్య, రామచంద్రారెడ్డి, సమ్మిరెడ్డి, పల్లె అదిరెడ్డి, రాజిరెడ్డి	0-31	"
"	280	రేమిడి చంద్రయ్య, పల్లె అదిరెడ్డి, రాజిరెడ్డి	0-01	"
"	274	కేసిరెడ్డి రాంరెడ్డి గుర్రం రఘుపతిరెడ్డి	0-34	"
"	227	బోద రాజయ్య, రామయ్య, నర్సయ్య, చు ఉ వీరయ్య	1-04	"
		మెటుపల్లి, భీమదేవరపల్లి తాలూకా		
"	948	వడ్డనేని నర్సింగం, రాజారావు ఆనందరావు, లింగారావు	0-07	"
"	950	చిదుర నరోజనీదేవి చినరాజయ్య, అగయ్య, వీరయ్య	0-14	"
		మొత్తము	7-31	"

(సం) ప్రభుత్వ సహాయ కార్యదర్శి
పీఠి పాడుదల విభాగము, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

DIPR No. 2551/Adl/C2/85

EDUCATIONAL

ఏ. పి. టి. కె. సీరీస్
1 ఆంధ్రా, నాగార్జున, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా, కాకతీయ ఓపెన్ యూనివర్సిటీల డిగ్రీ కోర్సులకు ఇంగ్లీష్ గైడ్స్
2 బి.ఏ., బి. కాం. ఎంట్రెన్సు ఇంగ్లీష్
3 ఇంటర్ అన్ని పబ్లిక్ పరీక్షలకు గైడ్స్
4 S.S.C. - ఇంగ్లీష్ గైడ్
5. గ్రామర్ సీరీస్
6. ఏ. పి. పి. యస్. సి (గ్రూపు 2.A) గోల్డెన్‌పబ్లిషర్స్, గుడివాడ.521301.

టీవీలో ఈరోజు

ఉదయం 9 టివిన్యూస్ 12 45 లిరిక్ 4 గంటలకు ఉన్నత విద్య. సాయం కాలం 5-45 కి తెలుగు చలన చిత్రం.

"చేయెత్తి జైకొట్టు"

నటీనటులు, కృష్ణంరాజు, గీత, సూరజ ప్రసాద్, త్యాగరాజు, గోకిన రామారావు గిరిబాబు, ఎల్.పి.

వేలం అమ్మకం నోటీసు

జీప్ అమ్మకం

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గోదావరి గాగింగ్ డివిజన్, సెంట్రల్ వాటర్ కమీషన్ హెచ్.నెం. 11-4-624. ఏ సి. గార్డ్స్, హైదరాబాద్-500004 (అం. ప్ర) వారిచే ఒక జీప్ పెట్రోల్ జీప్ (CJ3B) 1984తేది 4-10-1985 నాడు మ 3 గం.కు "పున్నమి పున్నచోటన" ఎదురివైపు బహిరంగ వేలంలో అమ్మబడును. కార్యాలయపు ఆవరణలో తేదీ 20-9.85 తర్వాత ఏ పనిరోజులోనైనా ఉ 10.00 గం. నుండి సా 5 గం॥ మధ్య వాహనమును పనిని నిమిత్తం పంపబడును, మిగతా వివరాలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారిని ఫోన్ 33645 మీద గానిలేదా స్వయంగా గాని సంప్రదించవచ్చును. వాహనము నెం. MHA-5855 తేది 4-10-85 మ 3 గంటకు వేలంవేయబడును. టామిక్ క్లాసర్-లైట్ మోటార్ వెహికల్ (జీప్), తయారి-మహేంద్ర&మహేంద్ర. మోడల్ CJ3B 1964 తయారి. ఇంజిన్ నెం. 646377 చేసిస్ నెం. 124676; హైలేజ్ రన్-2,34.784 కి.మీ లు పాటదారులు వేలంలో పాల్గొనుటకు 2 గంటకు ముందుగా రూ 100/ లను డిపాజిట్టుగా డిపార్ట్‌మెంట్ వద్ద డిపాజిట్ చేయవలెను, వేలం ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పాటమొత్తంలో 25%ను నగదుగా చెల్లించవలెను. పాటఅంగీకరించిన 3 రోజులలోగా మిగతాపాట మొత్తమును చెల్లించాలి. పాటఅంగీకారము:- ఏ కారణములు తెలియజేయకనే ఏదేని లేదా అన్ని పాటలను హెచ్చుపాటలో సహా తిరస్కరించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు అధికారం గలదు. వేలం వేసిన సామగ్రిని తొలగించుట:- 1. పాటను అంగీకరించిన 3 రోజులలోగా వేలం వేయబడిన సామగ్రిని తీసుకొనిపోవలెను. అయితే, వేలం మొత్తం చెల్లించిన వెంటనే వాహనమును తొలగించుకోవచ్చును. 2. కొనుగోలుదారుడు పాటమొత్తమును పూర్తిగా చెల్లించిన వెంటనే. వేలం వేయబడిన స్టోరుల మీద ఇతనికి హక్కు సంక్రమించును. మరియు నిర్దేశిత సమయంలోగా కార్యాలయపు ఆవరణనుండి వాహనమును తీసుకొనిపోవుట ఇతని కర్తవ్యము. ఈ సందర్భంలో వాహనమునకు పిల్చిరేజిగాని, అగ్నిప్రమాదం గాని లేదా ఏదేని ఎడురు చూడని పరిణామములవల్ల ఏదేని నష్టము సంభవించినచో, దీనికి ఇతనే బాధ్యత వహించవలెను. ఈ విషయంలో ఎటువంటి క్లెయిము పరిగణింపబడవు. 3. పాటదారుడు ఎడుటనే లేదా ఇతడి చేత ప్రాతమూలకముగా అధికారం యివ్వబడినవేరెంటు ద్వారా గాని స్థలము నుండి సామగ్రిని తీసుకొనిపోవలెను.

DAVP 539(164)85

కలెక్టరుచే భూసేకరణ ప్రకటన

మెమో నెం. D 3/5439/84 తేది: 1984 అక్టోబరు 15

మా నవ్ ట్యాంక్ నుండి ఎస్. డి. హాస్పిటల్ వరకు రోడ్డు వెడల్పు చేసేందుకై ప్రజోపయోగము నిమిత్తం ఈ దిగువ తెల్పివున్న భూమి అవసరమై వున్నదని G.O. M.S. No. 713 తేది 1982 ఏప్రిల్ 30 క్రింద ప్రభుత్వాధికారాలు గల్గి వున్న జిల్లా కలెక్టరు, హైదరాబాదు భావిస్తున్నాడు. ఈ విషయమై ఇందుకు సంబంధించిన వారందరికీ భూ సేకరణ (సవరణ) చట్టం XXXVII అఫ్ 1923 చే సవరించబడిన భూసేకరణ చట్టం 1 అఫ్ 1894 లోని సెక్షన్ 4 (1) యొక్క నిబంధనల ప్రకారం ఇందు మూలముగా నోటీసు ఇవ్వబడుతున్నది, మరియు పరదు జిల్లా కలెక్టరు పరదు చట్టం లోని సెక్షన్ 4 (2) ప్రకారం సంక్రమించిన అధికారాలు నిర్వర్తించు అర్హత అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ, మునిసిపల్ కార్పొరేషన్ అఫ్ హైదరాబాదును మరియు వారి నిర్బంధికి, పని వారికి ఇందు మూలముగా అధికార మివ్వడమైనది, ఇది అత్యంత అవసరమైన కార్యమైనందు వల్ల చట్టం లోని 5-ఎ సెక్షన్ లోని ప్రొవిజన్లు దీనికి వర్తించవని చట్టం లోని 17 సెక్షన్‌లోని సబ్-సెక్షన్ (4) క్రింద పరదు జిల్లా కలెక్టరు ఇందు మూలముగా తెలియజేస్తున్నాడు.

హైదరాబాదు జిల్లా గోల్కొండ తాలూకా మల్లేపల్లి గ్రామం

ఈ క్రింది వారికి చెందివున్న పి. నెం. 10-3-304/1/C (TS No. 4/3 5/2 అఫ్ బ్లాక్ నెం. A అఫ్ వార్డు 35) లోని భూమి స్థలం:

కలీముల్లా (యజమాని మరియు ఆక్రమణ దారుడు): T.S.L.R. రికార్డు ప్రకారం కాలం నెం. 10 నందు రిజిష్టరు హోల్డరు యొక్క పేరు హసన్ అలీ మిర్జా గాను మరియు ప్రస్తుతపు అనుభవదారుని పేరు కాలం నెం. 20 నందు భాజా కలీముల్లా మరియు మిరహజున్నిసా బేగం w/o భాజా కలీముల్లాగాను చూపెట్టబడి వున్నాయి - 4.88 చ. గజములు.

మానవ్ ట్యాంకు నుండి ఎస్. డి. హాస్పిటలు వరకు రోడ్డు వెడల్పు చేసేందుకై ప్రజోపయోగము నిమిత్తం ఈ దిగువ తెల్పిన భూమి విస్తీర్ణం 4.88 చ.గ. లు గాని లేదా అంతకంటే ఎక్కువగా తక్కువగా గాని గల భూమి అవసరమై వున్నదని రెవెన్యూ డిపార్టుమెంట్ యొక్క G.O.M.S. No. 713 తేది 1982 ఏప్రిల్ 30 క్రింద ప్రభుత్వాధికారాలు సంక్రమించి వున్న జిల్లా కలెక్టరు, హైదరాబాదు వారు భూసేకరణ చట్టము లోని సెక్షన్ 6 క్రింద ఇందుమూలముగా తెలియ జేస్తున్నారు. పరదు చట్టం లోని సెక్షన్లు 3 మరియు 7 క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకు గాను అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ, మునిసిపల్ కార్పొరేషన్ అఫ్ హైదరాబాదు వారిని నియమించబడిన వారు మరియు పరదు భూమిని స్వాధీన పరచుకోవడానికి వీరికి ఉత్తర్వు ఇవ్వబడినాయి, చట్టం లోని సెక్షన్ 9(1)లో తెలియజేసిన విధంగా నోటీసు ప్రచురింపబడిన తేదీ నుండి 15 రోజుల గడువు కాలం తీరిన పిదప పరదు భూమిని స్వాధీన పరచుకోవచ్చునని జిల్లా కలెక్టరు, హైదరాబాదు వారు చట్టంలోని సెక్షన్ 7 అలుకు పరదు సెక్షన్ (1) క్రింద తెలియజేస్తున్నారు. పరదు భూమి తాలూకు ప్లాను అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ (సం పి హెచ్) హైదరాబాదు వారి కార్యాలయంలో వుంచబడినది. దీనిని ఆఫీసు వేళలో ఎప్పుడైనను తనిఖీ చేసుకోవచ్చును.

హైదరాబాదు జిల్లా, గోల్కొండ తాలూకా, మల్లేపల్లి గ్రామం

ఈ క్రింది వారికి చెంది వున్న పి. నెం. 10-3-304/1/C (TS No. 4/3 5/2 అఫ్ బ్లాక్ నెం, A అఫ్ వార్డు 35) లోని భూమి స్థలం:

కలీముల్లా (యజమాని మరియు ఆక్రమణ దారుడు): T.S.L.R. రికార్డు ప్రకారం కాలం నెం. 10 నందు రిజిష్టరు హోల్డరు యొక్క పేరు హసన్ అలీ మిర్జా గాను మరియు ప్రస్తుతపు అనుభవదారుని పేరు కాలం నెం. 20 నందు భాజా కలీముల్లా మరియు మిరహజున్నిసా బేగం w/o భాజా కలీముల్లా గాను చూపెట్టబడి వున్నాయి - 4,88 చ. గజములు.

(సం) కలెక్టరు,
హైదరాబాదు జిల్లా.

తాడిపత్రి మునిసిపాలిటి

టెండరు నోటీసు

ఆర్.టి. నం. నెం. 3003/85E1

తేది: 16-9-1985

తాడిపత్రి పురపాలక సంఘపు ఏరియాలో 1985-86 సంవత్సరంలోనుండి దీని నిర్వహణకు రావలసిన రు. 40,000 లు విలువ చేయు సామానులు సరఫరా చేయుటకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి అనుమతితో నడుపబడుచున్న స్మాల్‌స్కేల్ ఇండస్ట్రియల్ యూనిట్ల వారి నుండి మాత్రమే సీలువేయబడిన టెండర్లు 3-10-85 గురువారం సాయంత్రం 4.00 గం.ల వరకు మునిసిపల్ కమీషనర్‌చే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రం 4-30 గం.లకు హాజరైన టెండరుదారులు లేదా వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షంలో టెండరు తెరువబడును. 1-10-1985 తేది మంగళవారం సాయంత్రం 5.00 గం.ం లోపల షెడ్యూలు ఖరీదు మునిసిపల్ ఖజానాలో చెల్లించి టెండరు షెడ్యూలు పొందవలెను.

(సం) సి. శ్రీనివాసులు
కమీషనర్ తాడిపత్రి మునిసిపాలిటి.

అంధ్ర సచిత్ర వార పత్రిక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గిరిజన సంక్షేమ శాఖ

1. ఈ క్రింది పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. పని :

1) సురారన్ నందు 2) కొండాయి 3) తిమ్మంపేట 4) మంతవాడ 5) కనకనూడు 6) చెలపాక్‌ల యందు నేల్పమెన్ కొరకు డి. ఆర్. డిపో నిర్మించుట మరియు వాచ్‌మన్ క్వార్టరు నిర్మించుట.

3. అంచనా విలువ లక్షలో : రూ. 1.50 ఒక్కొక్కటి.

4. టెండరు షెడ్యూలు ఖరీదు + ఎస్.టి. (విడివిడిగా) :- 100/- + 4-50 ఒక్కొక్కటి.

5. ధరావత్తు సొమ్ము రూ. 2250 + 1500 ఒక్కొక్కటి.

6. పనిమూర్తి గడువు : ఒక్కొక్కదానికి 6 నెలలు.

7) అర్హులైన కాంట్రాక్టర్ల తరగతి: (II) మరియు అపై తరగతి.

8) దరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది : 23-9-85.

9) టెండరు షెడ్యూళ్ళు వారి చేయబడు తేది 25-9-85.

10) టెండర్లు ఈ క్రింది వంతకం దాటని తేది 26-9-85 నాడు మ. 3 గం. వరకు అందుకొనబడి అదే రోజు మ. 3-30 గం.లకు తెరువబడును.

(సం) ఎగిక్యూటివ్ ఇంజనీర్
గిరిజన సంక్షేమ శాఖ
అశ్వరావుపేట ఘనపూర్
ఏటూరునాగారం
వరంగల్ జిల్లా

DIPR/2685/Adl/C2/85

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా వార్లయింటు శ్రీమతి ఎస్. పద్మావతి భర్త శ్రీ ఎస్, రాజేశ్వర్, మకాం ఎద్యానగర్, హైదరాబాద్‌గాడు. కొనుగోలు ఒప్పందం నిమిత్తముగా కీ.శే. శ్రీ ఎస్ రామలింగం గారి భార్య శ్రీమతి నాగవల్లి సరస్వతితో సికింద్రాబాద్, ఉత్తర లాలాగూడలోని అంబేద్కర్‌నగర్‌లోగల సన్నెండివవార్డు ఒకటవబ్లాకులోని యింటి నం 785/5 66.66 చ.గజాలు 55.18 చ మీటర్లు విస్తీర్ణంగల యిల్లును కొనుగోలు చేయుటకు విక్రయ ఒప్పందం చేసికొని, తగిన బయానా చెల్లించి యున్నారు

కావున పరదు ఆస్తిపై లేదా వ్యవహారంపై ఏ హక్కు, అర్హతలేదు అనుకొనుచుగాని లేదా అమ్మగారికి సంబంధించి ఆక్షేపణలుగాని వుంటే, వాటి దస్తావేజు రుజువులతో ఈ ప్రకటన వెలువడిన ఒక వారంలోగా రిగువ వంతకం దాటని సంప్రదించవలెను; పరదు కాలంలోగా ఆక్షేపణలు అందక పోతే వార్లయింటు కొనుగోలు వ్యవహారాలు పూర్తి చేసికొందుడు. ఆపైనవచ్చే ఆక్షేపణలు పరిగణింపబడును

జడ్. వీరభద్రరావు,
M A LL B.,
అడ్వకేట్
164, దర్బార్‌రోడ్
బోలారం సికింద్రాబాద్

డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్
సివిల్ ఇంజనీరింగ్ డివిజన్
(ఎలక్ట్రికల్ ప్రాజెక్టు)
ఇసిఐఎల్ పోస్ట్, హైద్రాబాద్-500762

టెండరు నోటీసు నెం E/55/85

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ హైద్రాబాద్ వద్ద డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డి ఎ ఇ) హౌసింగ్ కాలనీకు గాను సెంట్రల్ ఫ్యూగల్ వంట్స్‌ను సరఫరా చేసి బిగింట్ ఎరేంజిచి & పని చేయించు నిమిత్తగాను సీలు వేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఇసిఐఎల్ పోస్ట్ హైద్రాబాద్-500762 వారిచే తేది 18-10-85 మ. 2 గం వరకు కోరబడుచున్నవి. పని అంచనా విలువ రూ. 95,000. (రూపాయలు తొంభై అయిదువేలుమాత్రమే) ధరావత్తు సొమ్ము డిపాజిట్ రూ. 2,375 (రూపాయలు రెండు వేల మూడు వందల డెబ్బై అయిదు రూపాయలు మాత్రమే) వరకు & టెండరు డాక్యుమెంట్లకై ప్రాతమూలకమైన అభ్యర్థన పెట్టుకొని, రూ. 25/- వంతున (తిరిగి యివ్వబడదు) మేనేజర్, సైనాన్స్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ హైద్రాబాద్-500762 వారి పేర్న ప్రాసు చేసిన డిమాండ్ డ్రాఫ్ట్‌లో అర్థరుసు పోస్టల్ ఆర్డరును హెడ్ పోస్టాఫీస్, సికింద్రాబాద్ (అం. ప్ర.) వద్ద చెల్లింపబడునట్లు పొంది, జత చేసి పంపిన, తేది 23-9 85 నుండి 5-10-85 వరకు ఉ 9 45 నుండి మధ్యాహ్నం 3 30 గంటల మధ్య పొందవచ్చును. అయితే వీటితో పాటు ఇటీవలి అధాయం ఎన్ను క్లియరెన్సు సర్టిఫికేటు, మరియు పై తరహా మరియు స్థాయి గల పనిని నిర్వహించుటకు సామర్థ్యమును తెలియజేయు సాంకేతిక, సంస్థాగత మరియు ఆర్థిక స్థోమత పరిశీలనకు దాఖలు పర్చవలెను davp 645(209)85

Directorate General Resettlement
(MINISTRY OF DEFENCE)
Maulana Azad Road, New Delhi 110011

మేనేజిమెంటు నందు రెండేండ్ల పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లోమా కోర్సు-ఎం బి ఎ డిగ్రీనకు సమానంగా ప్రభుత్వంచే గుర్తించ బడింది

1) రిటైరవుతున్న/రిటైరైన డిఫెన్సు సర్వీసు ఆఫీసరు, బ్రిగేడియర్ జనరల్ రిసెల్‌మెంట్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్సు తరపున ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజిమెంట్ పాట్నావారు మేనేజిమెంటు నందు పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా నిచ్చే టటువంటి తమ డిఫెన్సు స్కీము క్రింద ఒక కరెస్పాండెన్సు-కం-కాంటాక్టు ప్రోగ్రాంను 1985 నవంబరు 1నుండి నిర్వహిస్తున్నారు. ఇది ఎం బి ఏ డిగ్రీకి సమానంగా వుంటుంది.

2) పాట్నాలో ప్రతి అనువెలం నిర్వాత ఒక కాంటాక్టు ప్రోగ్రాం మరియు పరీక్ష వుంటాయి. వీటికి కాలపరిమితి మూడు 5 రోజులుంటుంది

3) కోర్సు తాలూకు ప్రాక్టికల్ ట్రయినింగ్ పరీక్ష భాగము డ్యూటీలో వుండి చేసినట్లు పరిగణించబడదు, మరియు ఏ విధమైన టిఎ/డిఎ ఇవ్వబడదు. ప్రాక్టికల్ ట్రయినింగ్ కాలంలో అధికారులు తమ రోజువారీ పనులు వారే స్వంతంగా చూసుకోవాలి.

4) అన్ని విధాల ఫీజు చేయబడి పై అధికారి చూసి నిధాన్ము చేయబడుతూ దానితో పాటు "DSLO TRG FUND" పేర్న రూ. 950/- లకు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, నిర్మాణ్ భవన్ న్యూఢిల్లీ-110011, పైన బ్యాంకు డ్రాఫ్టు పొంది జతపర్చి పరదు దరఖాస్తులను డైరెక్టర్ (ట్రయినింగ్) డైరెక్టోరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్ మౌలానా అజాద్ రోడ్, న్యూఢిల్లీ-1.0011 చిరునామాకు 198[illegible] అక్టోబరు 10 లోగా చేరునట్లు పంపవలెను. దరఖాస్తు ఫారంలను డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్), ఇండియన్ ఇనస్టిట్యూట్ అఫ్ బిజినెస్ మేనేజిమెంటు బుద్ధ మార్గ్, పాట్నా-800001నుండి పొందవచ్చును. davp686(192)85

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radha Krishna. Phones: 36992 35867.

'క్రౌనింగ్ గ్లోరీ' సబ్బు విడుదల

హైదరాబాదు, సెప్టెంబరు 20

ఒకప్పుడు దొరికే అన్నిరకాల సబ్బులను వాడి చర్మ ఆరోగ్యాన్ని పాడు చేసుకొనే బదులు బాలాకాలంగా మన్నిక కలిగి మరుపేడుగా నిలిచిన మంచి కంపెనీ ఉత్పత్తులను వాడి చర్మ సౌందర్యాన్ని పరిరక్షించుకోవాలని ప్రముఖ సినీనట శ్రీమతి జమునారావు అన్నారు. ఈనెల 16 వ తేదీ దేశంలో అత్యంత ప్రఖ్యాతి గాంచుకున్న గోద్రేజ్ కంపెనీ వారి కొత్తసబ్బు 'క్రౌనింగ్ గ్లోరీ' సబ్బును విడుదల చేస్తు అపి సైనిధిగా అన్నారు. తాను ముసలప్పుడు అవుతున్నా తన జుట్టు నల్లగా ఉండడానికి కారణం గోద్రేజ్ వారి హెయిర్ డై కారణమని ఆమె సభలో నవ్వుల మధ్య తెలిపారు.

ఎన్నో సబ్బులకు ఆర్డర్టియిజ్‌మెంట్ ఇచ్చినా తలగని అనుభూతి ఈ సబ్బును విడుదల చేయడంలో కలుగుతోందని దీనికి ముఖ్యకారణం ఆజయగోద్రేజ్" దంపతులు గోద్రేజ్ కంపెనీపై వచ్చే లాభాలతో బాలగైదువేలమంది అనాథ బాలలను పోషించడమని కాబట్టి "గోద్రేజ్" వారి ఉత్పత్తులను వాడడంవల్ల చర్మ సంరక్షణే కాక సేవా కార్యక్రమానికి కూడా ఉపయోగపడ్తాయి. కాబట్టి వారి ఉత్పత్తులే కొనాలని అమె కోరారు. శ్రీమతి జమున విడుదల చేసిన మొదటిసబ్బును జనసంరక్షణార్థం స్వీకరించారు.

తొలత గోద్రేజ్ కంపెనీ దక్షిణ ప్రాంతపు సేల్స్‌మేనేజర్ ఎ.కె.ఎస్.రావు గారు సబ్బు ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ సబ్బు ఒంటికి తలకు కూడా ఉపయోగపడుతుందని జుట్టు చిక్కనవడ వలే దీనితో ఎయిర్‌కండిషనర్ ఉందని తెలిపారు.

కార్యక్రమానికి పాత్రికేయులు జి.రామారావు (మెయిల్‌రామారావు) అధ్యక్షత వహించారు.

ఆర్.వెంకోబారావు వందన సమర్పణ గావించారు. కార్యక్రమానికి డి.వి.శర్మ తదితర అధికార్లు హాజరైనారు. సబ్బు విడుదల కార్యక్రమం అనంతరం బాట్ల శ్రీరాములు "ప్రేమపాశాలు" నాటిక ఆర్.ఎల్ రాజు మ్యూజిక్ ఎరేంజ్‌చేశారు.

రాయలసీమ సమస్యలపై డి ఎస్.ఒ సదస్సు

హైదరాబాద్, సెప్టెంబరు 20:

విద్యార్థి సంఘ (డి ఎస్ ఒ) ఈనెల 29 న అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "రాయలసీమ ప్రజల సమస్యపై సదస్సు నిర్వహిస్తుందని రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. కిరణ్‌కుమార్ ప్రకటించారు.

రాయలసీమ అన్ని జిల్లాల నుండి ఈ సమావేశానికి ప్రతినిధులు హాజరవుతారని అయన తెలిపారు.

బస్సు కాలువలోపడి ఒకరి మృతి: 15 మందికిగాయాలు

కడప, సెప్టెంబరు 20:

బాలూర్‌వద్ద ఒక బస్సు కాలువలో పడి ఒకవ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, 10 మంది గాయపడ్డారు. వారిలో ఒకరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు డి. శ్రీ తెలిపారు.

హైద్రాబాద్ బజార్

ఫోన్: 45229

శ్రీ వెంకట రెడ్డి

సభ్యమైన నేతి మిఠాయిలు

కోఠి మరియు సిటి బస్ స్టేషన్, హైదరాబాదు.

B.A.P.

ప్రతి బుధవారం మరియు శనివారం వెలువడే 'హైద్రాబాద్ బజారు'లో మీ ప్రకటనలు ఇవ్వండి. రేటు తక్కువ - పలితం ఎక్కువ.

కొత్త డిజైన్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJBHAN & CO. ఫోన్: 522714
అమ్మకం మరియు కొనుగోలు
గుల్జార్ హౌజ్, హైదరాబాద్
GANESH & CO.
అబిడ్స్, హైదరాబాద్ ఫోన్: 32861
గుల్జార్ హౌజ్
ఫోన్: 591587.

గ్రంథసమీక్ష

సుందర మందారము

"కాంతిశ్రీ" ఆచార్య వేంకటేశ్వర శాస్త్రి, వెల: రు. 20.00లు.

ప్రతులకు: ఆచార్య చంద్రశేఖర్, కాంతిదర్, మర్యాదపేట, కాదేవల్లి గూడెం.

రామాయణమును ఇప్పటికి ఎందరో తెలుగులోకి అనువదించారు. పారాయణం చేశారు, మళ్ళీ రామాయణం దేనికి? అనే ప్రశ్నకు విశ్వనాథవారు తెలిపినా సమాధానం ఇవ్వటం కూడా జరిగింది. రామాయణ సుందరకాండను వేంకటేశ్వర శాస్త్రి గారు గేయ కావ్యంగా రూపొందించ్చారు. ఈ కావ్యంలోని రచయిత వైదిధ్యాన్ని గురించి తనిగారే ఇట్లా చెప్పారు. "ఈ కావ్యంలో ముక్తాల పేరాలు మిల మిలలాడాయి! ఉపమాలంకారాలు ఉయ్యాలలూగాయి. ద్విపదలకు పట్టదారైన గానం చేశాయి, మధ్య మధ్య పద్యాక్షరులు, కందాలు అందగించాయి. అట్ట పెంపులు శేడగీతులు సీసాలు తొంగితొంగి చూశాయి."

ఈ కావ్యం కేవలం పండితు కొరకే కాకుండా పామరులు పాడుకొనుటకు వీలుగా అర్థగ్రహణకు అవకాశంలేకుండా సుందర కాండను పరమ సుందరంగా కావ్యస్వరూపంచేశారు శ్రీ శాస్త్రిగారు. వారికి సద్యాంధ్ర కవితా రీతులపై గూడ పట్టున్న ఎక్కువేమో రచనలో బాలాక్షరి కాల్పనిక కవిత ప్రధానం శ్రీవరుగా వ్యక్తమవుతుంది. సీతాన్వేషణలో హనుమంతుడు చూసిన దృశ్యాల్లో పుష్పక వర్ణన ఈ అభిప్రాయాన్ని బలపరుస్తోంది.

"మీ యమి శిల్పాలు పదుర
మంజాలో జాత్తకల్పనము
ఈ కళా అందమై ఇచట
ఈ తూపు జాన్పినదా!
ఏ మహా కవితామదాళి
మీ విహారభూమికలు
సంకల్ప మాత్రమ్ము చేత
పాకారమైనకో ఇచట!"

భాషాన్ని బట్టి శబ్దం, శబ్దం పడుచుం కవేది కవితా మర్మజ్ఞులెరిగిన రహస్యమే. కాన్నారి కలంలో శబ్దం, పదం భావాను గుణంగా పిడుగులు పెట్టాయి. రాక్షసుల మధ్య లంకలో సీతను చూసిన హనుమంతుడి భావన మనస్తత్వ విశ్లేషణం గానూ, శబ్దపు అట్టే తెలియని పాఠకుని కూడా కదిలించే విధంగానూ ఉంది.

"ఇన్ని కష్టాలో ఇన్ని దుఃఖాలో
ఇట్టి రాక్షసులో ఇట్టివందాలో
నమ్మడులె నాతల్లి నెమ్మనమ్మున
నిన్ను
ఈ స్థితిని ఎవరైన ఇట్లోట పనమ్ము."

రాక్షస మాయలో తనదికూడా ఒక భాగమని సీత భావిస్తుందని హనుమంతుడి విశ్వాసాభిప్రాయం. రామాయణ కథను గురించి సమీక్ష రాయవలసినఅవసరంలేదు. శాస్త్రిగారు సర్వవిధాలా చేయి తిరిగిన కవి కనుక ఈ సుందర కుంచారాన్ని అనామోదంగా రాయగలిగారు.

పరిపాలనా ప్రణాళిక

గ్రంథకర్త: వి. టి. చంద్రశేఖర్, వెల - 16.00, ప్రతులకు - శేఖర పార్టీ శేంద్ర కార్యాలయం, పేమూరివారి వీధి, మార్యారావు పేట, విజయవాడ - 2.

ఈ పుస్తకంలో రెండుభాగాలున్నాయి. మొదటి భాగంలో ద్వైత సామ్రాజ్యము, ప్రజారణా వ్యవస్థ, రేడియో వంటి 14 వ్యాసాలున్నాయి. రెండవ భాగంలో ఆలోచించి ప్రానిన వ్యాసాలివి. ప్రస్తుత పరిపాలనా వ్యవస్థపట్ల ఆసంతృప్తివెలిబుచ్చి, ఆ అసంతృప్తికి కారణాల నన్వేషించి ప్రజా ప్రభుత్వం ఒక్కటే ప్రస్తుత వ్యవస్థలో లోపాలను తొలగించగలదని ఈ గ్రంథకర్త వాదించాడు. రెండవ భాగంలో పనులు, డబ్బు, వ్యవసాయం, నీటి పరవరా వంటి 10 విధానాలున్నాయి. ఈ పుస్తకం ప్రతిపాదించిన సూతనపరిపాలనా వ్యవస్థ సిద్ధాంతాలను పరిశీలించదగినవే. అయితే ప్లేటో వంటి తత్వవేత్తలు ప్రతిపాదించిన "ఉహా రాజ్యం" కాలాలి శేఖర పార్టీ ఆశించుచున్నదా? గ్రామ ప్రభుత్వం, జిల్లా ప్రభుత్వంలో నేరుగ కేంద్ర ప్రభుత్వం యేర్పరాలని ఎం ఎన్ రాయ్ చాలా సంవత్సరాల క్రిందటనే ప్రతిపాదించాడు. కాని ఇంతవరకూ ఆ దిశగా కృషియేమి జరగలేదు. ఇటువంటి అంశాలను గురించి రాజకీయవాదులు, మేధావులు ఆలోచించి, అవరణయోగ్యమయినవాటిని అమలు జరిపితే ఎంత బాగుండును. శేఖర పార్టీ ప్రణాళికలోని అంశాలుకూడా ఆలోచించదగినవే. ఎవరుఆలోచించువాడు. ప్రజలనుంచి ఇంత పెద్ద ఆలోచనను ఆశించగలమా?

—వి. ఎస్. అవధాని

స్వామి అయ్యప్ప మరియు విశ్వమానవ గీతి

యస్. పి. శేషాచార్య, వెల: లేదు, ప్రతులకు: ఎన్. సి. ఇందిరమ్మ; 2.2.647/149.ఎ శ్రీహర్ష నిలయం. సెంట్రల్ ఎక్సైజ్‌కాలనీ. హైదరాబాద్ 500018.

స్వామి అయ్యప్ప అవతారపూర్వగాథ ఈకావ్యం. దీంట్లో విష్ణువు, శివుడు, మోహిని, మహిషాసురుడు, మహిషి పోరాటాలు, అకస్మాత్తుగా గమ్మత్తులు జరగటం మొదలై సహస్రాబ్దాలతో కూడిన కథఇది. అద్భుతకల్పనలే భగవదంశ అనుభవే కాబట్టు తప్పనిసరిగా ఈ పుస్తకం చదవాల్సింది. ఈకథ చదువుతున్నంతసేపూ ఒకలాదార్యత దర్శకత్వంలో సినిమా చూస్తున్నట్లుంది. విశ్వమానవ గీతలో మూడు అన్నాయి.

"ద్రోహ లెత్తుకెనురకర్గిన ఏమిటి?
జానిదృష్టి కథమ్మపైన యుండు
వల్లె వేయువన్ను వెల్ల వేదాంతాల
స్వార్థ మురుగలేని జ్ఞానమేల"

ఇట్లాంటి పద్యాలు. స్వామిఅయ్యప్ప మీద ద్విపదలు (మంజరి) ఈ పుస్తకంలో ఉన్నాయి.

కార్తీక.

ఆకాశవాణి బాలల నాటకోత్సవం

హైదరాబాదు, సెప్టెంబరు 20:

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఆధ్వర్యాన ఇటీవల రవీంద్ర భారతిలో బాలల నాటకోత్సవం నిర్వహించ బడింది సుమారు వందమంది బాలికలు బదు నాటకాలను రమ్యంగా ప్రదర్శించారు.

భక్తి హాస్యంతో అందరిని అలరించిన నాటిక "మంచిపిల్ల ప్రాయం"— అక్కయ్య రవన కన్నుల పండుగగా స్వప్నలోకాల్లోకి తీసుకునివెళ్లిన ఫెయిరీ టేల్ "స్నోవైట్" ఆంధ్రదాలనంద సంఘంవారి ప్రదర్శన విజయవాడ బాలానంద సంఘం వారి సంగీత రూపకం ఆపుత్రుడి బొమ్మ పూర్ణమ్మ శ్రీమతి గిడుకు విశాలాక్షి దర్శకత్వంలో గురజాడ వారి సందేశాన్ని మనస్సులు హత్తుకు పోయేట్లు చెప్పింది.

వేంకటరమణా బాలానంద సంఘం వారి "బ్రహ్మలీడ్పు", క్రొత్త బాలానంద సంఘం వారి "ఏది ముందు" ఎంతో పరదాగా సాగాయి. రవీంద్ర భారతి ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయింది. ఇంత పకడ్బందీ కార్యక్రమాన్ని అందించిన ఆకాశవాణి కార్యక్రమ నిర్వాహకురాలు శ్రీమతి తురగా జానకిరాణి, ఇతర అధికారులు అలిసందనీయులు ప్రదర్శన ప్రారంభంలో స్టేషన్ డైరక్టరు శ్రీ సెల్వం స్వాగతం చెప్పారు.

ఆస్ట్రేలియాలో సౌరశక్తి వాహనాల పోటీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:

1986 లో ఆస్ట్రేలియాలో 3200 కిలోమీటర్లదూరానికి మొదటి అంతర్జాతీయ సౌరశక్తి వాహనాల పోటీ నిర్వహించబడుతుంది. మోటరు వాహనాల్ని తయారుచేసి ఇది 100వ సంవత్సరం. ఆ సందర్భంలో ఈ పోటీ ఏర్పాటు చేయబడినట్టు హైకమిషన్ ఒక ప్రకటనలో తెల్పింది.

ఈ "సోలార్ చాలెంజ్"లో రష్యా, అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, జపాన్, దక్షిణ అమెరికా, మధ్య ప్రాచ్య దేశాలకు చెందిన వాహనాలు (10 సౌరశక్తివరకు) పాల్గొంటాయి. అవి డార్విన్‌నుండి అడిలాయిడ్ వరకు ప్రయాణం చేస్తాయి.

ఎన్.ఎస్.ఎస్. క్యాంపు

వరంగల్, సెప్టెంబరు 20:

అంతర్జాతీయ యువజన సంవత్సరం సందర్భంగా పదమూడు రోజుల స్పెషల్ క్యాంపును ఎన్. ఎస్. ఎస్. వరంగల్ యూనిట్ ఈ నెల ఎదమూడు నుంచి ఇరవైఐదు వరకు తిరువతిలో నిర్వహిస్తారు. ఈ క్యాంపులో పన్నెండు మంది నంగి మహిళా కళాశాల విద్యార్థినులు పాల్గొంటున్నారు. (పి)

రాయలేలినగడ్డ బతుకెండిపోతోంది

గుత్తి, సెప్టెంబరు 20:

"కుందాలతో కొలిచి కోటి రత్నాలు, మూటల్లు గట్టి మంది ముత్యాలు" పేర్చి యించిన నేలగా పేరు పొందిన రాయలేలిన సీమలో మేకలు నోచుకొని మూగ జీవాలను వచ్చిన వెలకు అమ్ముకుంటున్నారు. వంటలు మారిపోయి, దొక్కలు ఎండిపోయిన రైతులు, కూలీలు వలస పోతున్నారు. అలాటి స్థితిలో దయనీయంగా దర్శనమిస్తోంది గుత్తి తాలూకా.

ఈ తాలూకా మొత్తం విస్తీర్ణం 99,499 హెక్టార్లలో 12,043 హెక్టార్లు అడవులు వున్నాయి. మిగిలిన భూమి సాగులో వుంది. అయితే వర్షాలు లేక, ఏకాలంలో ఆకాశం నుండి "మక్క" రాలక వేడకవగ, పత్తి, జొన్న పైరులు పాడై పోయాయి, తాలూకాలోని 150 గ్రామాలలో కేవలం 25 గ్రామాలకు కొద్దిపాటి నీటిపారుదల సౌకర్యం వుంది. మిగిలిన 125 గ్రామాల పరిస్థితి వర్షాలపై ఆధారపడినవే. వర్షాభావంవల్ల అప్పుడే క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయి. నీటిఎద్దడి ప్రారంభమైంది.

చెరువులు, కాలువలు, వ్యవసాయ బావులలో నీరు ఇంకి పోయింది. ఆ బావుల క్రింద పైర్లలో 25 శాతానికి కూడా నీరు లభించటం లేదు. విద్యుత్ సరఫరా లోపాలవల్ల బావిచోట్ల మోటార్లు కాలిపోయాయి. ఈ ప్రాంతంలో 20 ఎకరాల భూమికల రైతుకూడా పరాయి చోట్ల కూలి నాలి చేసి కూడబెట్టుకొని, తిరిగి వచ్చి యిల్లు, పొలాలు చూసుకొని వెళ్ళిపోతున్నాడు.

జూన్, జులై మాసాలలో కురిసిన కొద్ది వర్షంపై కొండంత ఆశ పెట్టుకొని అందిన చోట్లల్లా అప్పు చేసి కొందరు రైతులు హెచ్చు ధరకు వేరుశనగ విత్తనాలు, రాసాయన ఎరువులు కొని పైపు సాగుచేయగా, ఆగస్టు, సెప్టెంబరు నెలలో బావులు రాళ్ళ పైర్లు దెబ్బ తిన్నాయి. నల్ల, జొన్న పైర్లు మూరెడు, కొర్ర పైరు జానెడు ఎత్తు ఎదిగి, ఆ పైన తిడి లేక ఎదుగు రాక ఎండి పోయాయి.

తుంగభద్ర, మధ్య పెన్నాలకు చెందిన జలాలు కొన్ని గ్రామాలకు అందుతుండేవి. అయితే ఈ సంవత్సరం ఆ కాలువలు మరమ్మతులో వున్నందున నీరు వదలం లేదు, ఆ నీటిపై ఆశతో పైరు వేశామని. అది ఎండిపోయిందని అనగానదొడ్డి, అబ్బెదొడ్డి, పాత కొత్త చెరువు, దంచెర్ల, పై. బి. చెరువు, రజాపురం,మూరూరుదొడ్డి రైతులువాపోయారు. ఈ కాలువల క్రింద 10 వేల ఎకరాలలో వందకోట్ల రూపాయల విలువైన వేరుశనగ వంట నష్టమై పోయిందని తెలిసింది.

ఇదిలావుండగా పశువుల స్థితి మరింత దయనీయంగా వుంది. మేతలేక దొక్కలెండి, బక్కచిక్కిన పశువులను ప్యాసిలి, పత్తికొండ సంతలకు తోలుకుని పోయి వచ్చిన ధరకు అమ్ముకుంటున్నారు. యజమానులు. వేలరూపాయల వెలగల పశువులను వందలకు విక్రయిస్తున్నారు. వ్యవసాయ కూలీలకు చెయ్యటానికి పని తీపటానికి తిండిలేక కొంపాగోడు వదలి వలస పోతున్నారు.

ఇక చెరువుల సంగతి చూద్దామంటే అవి ఎండిపోయి ఆకాశం వంక చూస్తున్నాయి. పెద్దనదిపెన్న ఏనాదో యింకి పోయింది. నీటి పూటలు అడుగంటి పోయాయి, రాయలకాలంలో నిర్మితమైన గుత్తి, ఎర్ర తిమ్మరాజు, పాతకొత్త చెరువులు, ఇవికాక చిన్నచెరువులు. కుంటలు దాదాపు 85 వున్నాయి. ఏ ఒక్క దానిలోను నీరులేదు. 11 వేల ఎకరాల ఆయకట్టుకలగుత్తి చెరువుక్రింది భూములలో మూడేళ్లుగా పంటలులేవు, అయినా శిస్తు తప్పటంలేదు.

అందువల్ల గుత్తి తాలూకా సంతటిపీ కరువు ప్రాంతంగా ప్రకటించి, సహాయ కార్యక్రమాలు చేపట్టటం అత్యవసరం. ఎక్కడి కక్కడ రోడ్లనిర్మాణం, చెరువుల కుంటల మరమ్మతు, పూడిక తొలగింపు వెంటనే ప్రారంభించాలి. పశువులపేరను విరివిగా తెప్పించి తగ్గింపు ధరలకు పరవరా చేయాలి, వృద్ధాప్య, వితంతు పింఛనులు అర్హులైన వారికి వెంటనేఅందించాలి అదాయంతో నిమిత్తం లేకుండా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని రైతులందరికీ వర్తింప చేయాలి, విద్యార్థులకు పరీక్షదుసుములతో సహా యితర దుసుములను రద్దుచేయాలి. వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలి.

పై చర్యలు తక్షణం చేపడితే పరిస్థితి కొంత మెరుగు పడవచ్చునని ప్రజలు ఆశిస్తున్నారు. (కం)

షోలాపూర్‌లో గణేశ్ ఉత్సవాల కమిటి

షోలాపూర్, సెప్టెంబర్ 20:

షోలాపూర్ భజనీపేట ఇందిరావసాహ్ అసోసియేషన్ వారు గణేశ ఉత్సవాల నిర్వహణకు ఈ కింది వారితో ఒక కమిటీ వేసుకున్నారు. అధ్యక్షులు: డా॥ విఠలకూరి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ కామని బొందయ్య. సెక్రటరీ శ్రీ బోడ సదానందం, జాయిన్ సెక్రటరీ శ్రీ అల్లే దత్తాత్రేయ, కశాసదార్ శ్రీ గోవింద నాగేష్, ఉత్సవ కార్యనిర్వాహకులు శ్రీ కనికి రాందాస్, శ్రీ బందం రామచంద్రం.

విశాఖ అభివృద్ధికి రు. 1 కోటి మంజూరు చేయాలని విజ్ఞప్తి

విశాఖపట్నం, సెప్టెంబరు 20:

నగరాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి పరచే పనులను చేపట్టడానికి కోటి రూపాయలు మంజూరు చేయవలసిందిగా విశాఖపట్నం కార్పొరేషన్ డెప్యూటీ మేయరు శ్రీ ఎల్లాజీరావు రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

డెప్యూటీ మేయరు పదవిని స్వీకరించాక మొదటిసారిగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నగరంలో మరుగునీటిపారుదల, పారిశుద్ధ్య సౌకర్యాలకు అభివృద్ధి పరచడానికి అవసరమైన చర్యలనన్నిటినీ తీసుకుంటామని చెప్పారు.

హిందూ అవిభక్త కుటుంబానికి లాభదాయకంగా ఉండేందుకు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీము సులభతరం చేయబడింది

1961 ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80—C క్రింద హిందూ అవిభక్త కుటుంబం లాభాలను వినియోగపరచుకొనేందుకు వీలుగా హిందూఅవిభక్త కుటుంబంలోని ఏసభ్యుడైనను హిందూ అవిభక్త కుటుంబం తరపున మరియు వారి కుటుంబం నుండి వచ్చే ఆదాయం నుండియైనను పబ్లిక్ ప్రావిడెంట్‌ఫండ్ స్కీము నవరించబడినది. హిందూ అవిభక్త కుటుంబపు నిధుల నుండి సంక్రమించిన తన స్వంత నిధులు పెట్టుబడి పెట్టవుండి దాని తాలూకు గల్గివున్న అకౌంటుతో పాటు ఈ అకౌంటు కూడా వీడిగా కల్గి వుండవచ్చు. ఋణాలు మరియు అడ్వాన్సులకు సంబంధించి స్కీములో రూపొందించి వున్న నిబంధనలు కూడ సడలించబడినాయి. ఋణాలు 24 నెలలకు బదులుగా ఇప్పుడు 36 నెలలలో తీర్చవచ్చును. 5 నుండి 5 ఏండ్ల వరకు డబ్బు తిరిగిపోందే పర్యాయ మూల సంఖ్య(Number of withdrawals) 3 నుండి 4 వరకు పెంచడం జరిగింది. డబ్బు తీసుకునే మొత్తంపరిమితి కూడా పెంచడం జరిగింది. పెట్టుబడిదారుల ఉపయోగార్థం సవరించబడిన దరఖాస్తు నమూనా మరల ప్రచురించబడింది.

పుస్తకాలు కావాలి

ఈ క్రింది పుస్తకాలు అమ్మదలుచు బస్వాబాద శామ పిడుకురూపే దరల వివరాలతో పమాధానం రాయ ప్రార్థన

1. శృంగార నైషధము
శ్రీ నాథుడిది - వ్యాఖ్యకలది

2. తూర్పానగురుదేవపద్ధతి
శ్రీగణపతిశాస్త్రి పరిష్కరించినది

బాక్సు నెం. 58
తెలుగు ఆంధ్రపత్రిక, విజయవాడ-3

శ్రీ వెంకటేశ్వర హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్
మచిలీపట్నం-521001. (ఆం.ప్ర.)

ఈ కళాశాలలో ఈ దిగువ తెలియపర్చిన ఉద్యోగాలకు 15 రోజులలోగా దరఖాస్తులు కోరబడుతున్నవి.

(1) ప్రిన్సిపాల్

(2). ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ మరియు లెక్చరర్స్ సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లలో.

(3) ఇంజనీరింగ్ ఎకనమిక్స్, సెమినార్లు, తియాలజీ, ఇంగ్లీషులలో లెక్చరర్లు

అర్హతలు:

(1) ప్రిన్సిపాల్: ప్రముఖమైన మంచి అకాడమిక్ రికార్డుతోపాటు కనీసం మొదటి తరగతి మాస్టర్స్ డిగ్రీ మరియు 5 సంవత్సరములకు తగ్గకుండా ఎడ్మినిస్ట్రేటివ్ అనుభవము, 10 సంవత్సరములు టీచింగ్ అనుభవము వుండవలెను.

పై పేర్కొన్న కాలగు ఇంజనీరింగ్ బ్రాంచీలలో యేఒక బ్రాంచిలో పైనమ డాక్టరేట్ డిగ్రీ కలిగియుండుట అదనపు అర్హత కాగలదు.

(2) ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు: మొదటి తరగతి మాస్టర్స్ డిగ్రీ మరియు ప్రొఫెసర్ పోస్టునకు అయా రంగములలో పి. హెచ్. డి. డిగ్రీ ప్రొఫెసర్ పోస్టునకు 10 సంవత్సరముల టీచింగ్ అనుభవము, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగమునకు 5 సంవత్సరముల టీచింగ్ అనుభవము వుండవలెను.

(3) లెక్చరర్లు: అయా సబ్జెక్టులలో 1 వ తరగతి మాస్టర్స్ డిగ్రీ మరియు మంచి అకాడమిక్ రికార్డు.

ఇంజనీరింగ్ ఎకనమిక్స్‌లో లెక్చరర్ పోస్టునకు బి.కామ్. డిగ్రీ చదివియుండి, ఆపుతర్వాత ఎం.బి.ఏ. అయివుండవలెను.

బి. ఇ. మొదటి తరగతి అర్హతలుకలిగిన మంచి అకాడమిక్ రికార్డు కలిగియున్నట్లయితే పరిశీలించబడును.

జీతం స్కేలు: యు. జి. సి. స్కేలు.

హెచ్చు విద్యార్హతలు మరియు అనుభవమున్నవారికి హెచ్చు ప్రారంభ వేతనము అయ్యవలకు పరిశీలించబడును.

దరఖాస్తు చేసినవద్యోగమునకు అర్హతలు తగినవాటిగా పరిగణించబడుట అంతకు తక్కువ పోస్టునకు వారిని పరిశీలించవలెను. దరఖాస్తులు కాలేజి రిజిస్ట్రార్, నాగార్జున యూనివర్సిటి, నాగార్జునసాగర్-522510వారికి పంపవలెను.

(సం.) డి. మధుసూధనశాస్త్రి,
సెక్రటరి & కరస్పాండెంట్.

FORM A

(See subparagraph (1) of paragraph 4)

Serial No. .....
Bank/Post Office .....

Application for opening a Public Provident Fund Account under the Public Provident Fund Scheme, 1968.

To
.....
.....
(Name of the Bank/Post Office)

I, ... hereby apply for opening an account under the Public Provident Fund Scheme, 1968, in my name/in the name of Kumar/Kumari ..... of whom I am the guardian and tender herewith Rs..... (Rupees.....) in cash/cheque as the initial subscription.

Permanent address of subscriber/guardian .....

I agree to abide by the provisions of the Public Provident Fund Scheme, 1968, and amendments issued thereto from time to time.

ACCOUNT IN THE NAME OF A MINOR

Date of Birth of Minor .....
Applicant's relationship with minor, if any .....

*(1) I hereby declare that I am not maintaining any other Public Provident Fund Account.

*(2) I hereby declare that I am not maintaining any other Public Provident Fund Account except an account on behalf of a minor or an account for getting the benefit for Hindu Undivided Family under section 80C(2)(b)(i)(2) of the Income-tax Act, 1961 (43 of 1961).

Date

Signature or thumb impression of subscriber/guardian.

Additional Specimen
.....
.....

Note 1 : Under the Public Provident Fund Scheme normally an individual can have an account on his own behalf or on behalf of a minor of whom he is the guardian. However, an individual who is a member of a Hindu Undivided Family can open another account for contribution to the Fund on behalf of and out of the income of the Hindu Undivided Family. In the latter case, the letters "H.U.F." should be added after the name of the subscriber.

Note 2 : *Delete whichever is not applicable.

FOR THE USE OF ACCOUNTS OFFICE

The account has been opened on ..... with Rs..... under Public Provident Fund Account No.....

Pass Book No. ..... has been issued.

Date :

Accounts Officer

GANESH CHATURTHI in Vimal

Ganesh Chaturthi takes on an extra-special air when you dress up in Vimal's new festival range. Come choose from a select array of Suitings, Shirtings, Sarees and Dress Material. In exquisite textures and cheerful colour combinations to go with your merry mood.

VIMAL
Authorised Showroom
BOMBAY SWADESHI STORES LTD.,
1-6-1, M.G.Road,
Secunderabad-3
Phone : 72864

Vimal Showrooms: The largest nationwide retail network. There's one near you.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938 - 1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధననామ సం. భాద్రపద శు. అష్టమి: శనివారం

1985వ సం. సెప్టెంబరు 21: శనివారం. శు. అష్టమి: రా 3 49. జ్యేష్ఠ: మ. 8.19 వర్జ్యం: సా. 4-04 మొదలు 5-37 వరకు.

1985వ సం. సెప్టెంబరు 22: ఆదివారం శు. నవమి: రా. 2 42. మూల ఉ. 7.33 వర్జ్యం: ఉ. 6-10 మొదలు 7 33 వరకు. సా. 5-01 మొదలు 6-36 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధనామ సం. భాద్రపద శు. అష్టమి: శనివారం

అందుబాటులో లేని కొన్ని లక్ష్యాలు

ఏడవ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగంమీద పెట్టు బడి రూ. 180000 కోట్లు ఉండాలని ప్రణాళికా సంఘంవారు నిర్ణయించారు. పూర్తి వివరాలు ఇంకా వెలువడలేదు కాని బొగ్గు, విద్యుచ్ఛక్తి, చమురు లేదా పెట్రోలు, రైల్వేలు మొదలయిన వాటి అభివృద్ధికి కావలసిన వనరుల కేటాయింపు చెయ్యటం జరిగింది. మెట్ట పొలాల పంటని మెరుగుపరచటం, తూర్పు ప్రాంతంలో వరి సాగుబడిని పెంచటం, అడవారి సామాజిక-ఆర్థిక ప్రగతికి దోహదాలుకల్పించటం; మానవ సంపద, సంఘ సంక్షేమ, విద్యాభ్యాసం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ. మొదలయిన వాటిని అభివృద్ధి పరచటం-వీటన్నిటికీ ప్రత్యేకంగా ప్రాముఖ్యం ఇవ్వబడింది. ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ మానవ సంపదకి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారుట ఆయన అభిప్రాయంలో ఈ అంశాలపట్ల ఇంతకి ముందు ప్రణాళికలలో తగిన శ్రద్ధ చూపించబడలేదు. సంఘ సేవకి కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారుట ఆపలు అన్నిటికీ అవసరమయిన అధోనిర్మాణపు (ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్) నిర్మాణాలు తగినంతగా జరిగేందుకు కావలసిన చర్యలు తీసుకోలేదని కూడా ఆయన అందలించారుట.

ఈ వివరాలు వెలువడిన తరువాత ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ మన్‌మోహన్‌సింగ్ ప్రణాళిక యొక్క వ్యూహం బాగానే ఉన్నదని సమర్థించారు. ఏడవ ప్రణాళికలో అభివృద్ధి అయిదు శాతం ఉండగలదని ఆయన అనుకుంటున్నారుట ఈ ప్రణాళికలో అధో నిర్మాణానికి. మానవ సంపద అభివృద్ధికి తగిన సంత ప్రాధాన్యం ఇవ్వబడినదని ఆయన అంటున్నారు. ఈ ప్రణాళికలో వనరుల కొరత ఉండబోదని ఆయన అభిప్రాయం. ప్రణాళికకాలంలో అభివృద్ధి మొత్తం అయిదు శాతం ఉంటే నాలుగు శాతం వ్యవసాయ రంగంలోనూ, ఎనిమిది శాతం పరిశ్రమల రంగంలోనూ ఉండగలదుట.

నిరుద్యోగ సమస్య ప్రపంచం అంతటా తీవ్రంగా ఉన్నట్లు చెప్పబడుతోంది. భారతదేశం సంగతి చెప్పనక్కరలేదు. అందుచేత ఏడవ ప్రణాళికలో సాలుగు కోటిమందికి అదనంగా ఉద్యోగాలు వచ్చేందుకు అవసరమయిన చర్యలు తీసుకొనబడగలవని ప్రణాళికా సంఘంవారు అంటున్నారు. లోటుదారి ద్రవ్య విధానం అదుపులో ఉంచబడగలదని శ్రీ మన్‌మోహన్‌సింగ్ అంటున్నారు కాని, ఆయన మాటలు అంతగా నమ్మకం పుటించవు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోనే ప్రభుత్వం బడ్జెట్‌లో లోటు ఊహకి అందని పరిమాణాలని అందుకుంటోంది. భారతదేశంలో లోటు అదుపులో ఉండగలదంటే ఎందరికో విశ్వాసం కలగదు. దగుమతులు 7 8 శాతం పెరిగితే ఎగుమతులు 6 8 శాతం చొప్పున అధికంకాగలవని ప్రణాళికా సంఘంవారి అంచనా. ఇది కూడా నమ్మదగిన అంచనాగా తోచదు ఏడవ ప్రణాళిక ఎంత బాగా ఫలితాలు ఇచ్చేది దేశంలో జరగబోయే పరిపాలనమీదనే ఆధారపడి ఉంటుందని శ్రీ మన్‌మోహన్‌సింగ్ అంటున్నారు. ఆయన ఈ వ్యాఖ్యాని ఎవరూ కాదనలేరు అయితే పరిపాలనకి అందుబాటులో ఉండే ప్రణాళికలని తయారు చేస్తే బాగా ఉంటుంది వాస్తవాలని అశ్రద్ధచేసి గొప్పని పృష్ఠించుకునే ప్రణాళికలు మేలు చెయ్యలేవు

ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ పదిహేను సంవత్సరాల కాల పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికని రచించాలని పలహా ఇచ్చారుట అంటే, ఇంతకాలంలో రాగలిగిన సాంకేతిక పరిణామాలని నియతం దృష్టిలో ఉంచుకోవటం అవసరం అని ఆయన అభిప్రాయం అని శ్రీ మన్‌మోహన్‌సింగ్ వివరిస్తున్నారు. ప్రపంచమంతటా సాంకేతిక రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. వీటిని అశ్రద్ధ చేస్తే అనర్థాలు తప్పవు అభివృద్ధికి. సాంకేతిక వినియోగాలకి ఎంతో దగిర సంబంధం ఉన్నదన్న యదార్థాన్ని మర్చిపోరాదు.

మదిర దళారీల విద్యార్థుల ప్రదర్శన

మదిర, సెప్టెంబరు 20. మదిరలో పైళ్ళ గేటువద్ద ఉదయ బ్రిడ్జి నిర్మించాలని, మదిర నంతెన కూలిపోవటంతో మదిర మీదుగా బ్రాహ్మణ మరల్పడంవల్ల పాడైపోయిన రోడ్లను మరమ్మత్తు చేయించాలని పట్టాండు నిర్మాణాని త్వరితగతిగా పూర్తి చేయాలని, డిగ్రీ కళాశాలలో సైన్సు సెక్షనులు ప్రవేశపెట్టాలని కోరుతూ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థుల ప్రదర్శన జరిపారు. ప్రదర్శన సంతరం కూడలి రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని సమర్పించారు. మదిర కాలూకా యస్. యస్. ఐ. కార్యదర్శి శ్రీ కళ్యాణం వెంకటేశ్వరరావు డి. వై. యస్. ఐ శ్రీ టి. రాధాకృష్ణ ప్రదర్శనకు నాయకత్వం వహించారు. (స)

లాభసాటియైన ఓపెన్ కాస్ట్ మైనింగ్

దేశంలో ఇంధనం అవసరాలను తీరుస్తున్నవాటిలో బొగ్గు ముఖ్యమైనది. రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ దక్షిణ భారతదేశానికి గొప్ప వరం అంటే అతిశయోక్తి కాదు. సింగరేణి కాలరీస్‌లో ఉత్పత్తి అయ్యే బొగ్గు థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు, రైల్వేలకు, సిమెంటు కర్మాగారాలకు, పేపరు మిల్లులకు, పొగాకు క్యూరింగ్, తదితర పరిశ్రమలకు ఉపయోగపడుతున్నది.

బొగ్గు వినియోగం నానాటికీ పెరుగుతున్నది పెరిగే అవసరాలను తీర్చడానికి బొగ్గు గనులలో అధికోత్పత్తి సాధనకు కొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నారు అధికోత్పత్తిని సాధించే సుందరమైనపద్ధతి ఓపెన్ కాస్ట్ మైనింగ్. అంటే మట్టి పొరను తొలగించుకుంటూ బొగ్గు పల్వలను చేదుకోవడం, అక్కడినుండి క్వారీలలో మాదిరిగానే బొగ్గును త్రవ్వడం. ఈ పద్ధతివల్ల ప్రమాదాలు దాదాపు పూర్తిగా నివారింపబడతాయి. ఉత్పత్తి అధికమవుతుంది.

అయితే ప్రతిచోట ఓపెన్ కాస్ట్ గనులు త్రవ్వడం లాభకరంకాదు. మట్టి పొర తక్కువగావుంది. దాని అడుగున బొగ్గుపొర మందం ఎక్కువ వున్నప్పుడే ఈ పద్ధతివల్ల లాభం వుంటుంది. మట్టిపొర మందం ఎక్కువగా వుంటే దానిని తొలగించడానికి ఖర్చు అధికమవుతుంది. అందువల్ల ఎక్కడ ఓపెన్ కాస్ట్ మైనింగ్ త్రవ్వితే లాభసాటిగా వుంటుందో కనుగొని నిర్ణయిస్తారు.

ప్రస్తుతం సింగరేణికాలరీస్‌లో రెండు ఓపెన్ కాస్ట్ గనులనుండి ఉత్పత్తి అవుతున్నది. ఒకటి గోదావరి ఖని లోనూ, మరొకటి మణుగూరులోనూ వున్నవి.

విజయవాడనుండి పత్రికా ప్రతినిధుల బృందం ఇటీవల గోదావరి ఖని లోని ఓపెన్‌కాస్ట్ గనిని సందర్శించింది ఈ గని 3.6 చదరపు కిలోమీటర్లలో విస్తరించివుంది. 610 లక్షల టన్నుల బొగ్గు నిల్వఉన్నాయి. ఏడాదికి 20 లక్షల టన్నుల బొగ్గు ఈ గనినుండి తీస్తున్నారు ఈ గనిపై మొత్తం పెట్టుబడి 82 కోట్ల రూపాయలు.

రామగుండం ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనితోసహా మొత్తం 16 గనులున్నాయి. 74.85లో ఈ గనులలో బొగ్గు ఉత్పత్తి 47 5 లక్షల టన్నులు. 84-85లో సింగరేణి కాలరీస్ మొత్తం బొగ్గు ఉత్పత్తి 123 28 లక్షల టన్నులు. 85-86లో రామగుండం ప్రాంతంలో 60 55 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించవలసివుంది.

ఓపెన్ కాస్ట్ గనిలో పని అత్యధిక భాగం యంత్రాలద్వారానే సాగుతుంది. ప్రస్తుతం 46 మీటర్ల లోతులో త్రవ్వకం సాగుతున్నది. రోజుకు 4 వేల టన్నుల బొగ్గు తీస్తున్నారు

79.80లో 1.67 లక్షల టన్నులు,
80-81లో 2 77 లక్షల టన్నులు,
81 82లో 4 08 లక్షల టన్నులో,
82-83లో 8 36 లక్షల టన్నులు,
83.84లో 8 62 లక్షల టన్నులు,
84.85లో 8 97 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి జరిగింది.
85.86లో 15 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించవలసివుంది.

ప్రస్తుతం అడుగుపడుతున్న ఉత్పత్తి వేగాన్నిబట్టి బొగ్గుగని ఆయుర్దాయం 84 సంవత్సరాలుగా అంచనా వేశారు.

ఈ గని ప్రక్కనే మరొక ఓపెన్ కాస్ట్ గని త్రవ్వుతున్నారు. దీనికయ్యే ఖర్చు 130 కోట్ల రూపాయలు. ఈ గని 2 26 చదరపు కిలోమీటర్లలో విస్తరించివుంది. 870 లక్షల టన్నుల బొగ్గు నిల్వఉన్నట్లు అంచనా.

7వ ప్రణాళికలో సింగరేణి కాలరీస్‌లో మరో ఐదు ఓపెన్ కాస్ట్‌గనులు త్రవ్వాలని నిర్ణయించారు. ఈ గనుల నుండి 74 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది.

డ్రాగ్ లైన్ నిర్మాణం

ఓపెన్ కాస్ట్ మైనింగ్‌లో అద్భుతంగా ఉపయోగపడే భారీ యంత్రం వాకింగ్ డ్రాగ్‌లైన్. డ్రాగ్‌లైన్ నిర్మాణానికి అవసరమైన విడిభాగాలు అమరికపని తుడుగ్గా సాగుతోంది. ఈ ఒక్క యంత్రాని కయ్యే ఖర్చు దాదాపు 28 కోట్ల రూపాయలు. కరాంమైన ప్రదేశంలో విడిభాగాలన్నీ ఒకే యంత్రానివే అంటే నమ్మశక్యం కాని విషయం, యంత్రం బరువు 2 వేల టన్నులు. పట్టిని తోడటానికి వాడే బకెట్ కెపాసిటీ 24 చదపు మీటర్లు.

యంత్రానికి అవసరమైన విడిభాగాలను రాంచీ హెవీ ఇంజనీరింగ్ సంస్థ, బ్రిటన్‌కు చెందిన రాన్‌సమ్స్ అండ్ రాన్‌సియర్ సంస్థ సరఫరా చేశాయి.

డ్రాగ్ లైన్ నిర్మాణం 1986 మార్చి నాటికి పూర్తి కాగలదని అధికారులు చెప్పారు.

లాంగ్‌వాల్ పద్ధతి

బొగ్గు అధికోత్పత్తికి ప్రపంచ మంతటా ఇప్పుడు లాంగ్‌వాల్ పద్ధతిని ఉపయోగిస్తున్నారు. ఈ పద్ధతివల్ల అధికోత్పత్తితోబాటు, కార్మిక భద్రత పూర్తి భద్రతనివుంది.

లాంగ్‌వాల్ పద్ధతిలో మనుషుల ప్రమేయం స్వల్పం లాంగ్‌వాల్ ఫేస్ యంత్రాన్ని గనిలో వుంచుతాడు. ఈ యంత్రానికి ముందున్న శ్రమకాలు బొగ్గు గనిని ఆ కాలపరిమితి ఈ కాలపరకు (దాదాపు 100 మీటర్లు) త్రవ్వుకుంటూ పోతాయి. బొగ్గు కన్వేయర్ బెల్టుమీద పడి బయటికి వెడుతుంది. గని త్రవ్వకంలో ఇది అతుకిక నష్టమే.

గోదావరిఖని 1వ నంబరు గని లోనూ, కొత్తగూడెం వెంకటేశ్వరఖని లోను లాంగ్‌వాల్ ఫేస్ యంత్రాలను వినియోగిస్తున్నారు.

గోదావరి ఖనిలో 1వ పేవలో పనిచేసే ఈ యంత్రం పూర్తి చేసింది. ఈ పేవల్ పొడవు 930 మీటర్లు వెడల్పు 112 మీటర్లు. 1983 సంవత్సరం ఐదు 2వ ఈ పేవల్ పని ప్రారంభమై 85 జనవరి 25నపూర్తయింది. రోజుకు సగటున 1182 టన్నుల బొగ్గుఉత్పత్తి జరిగింది. రెండవ పేవల్ పని 86 మార్చిలో ప్రారంభమైంది.

7వ ప్రణాళికలో సింగరేణి కాలరీస్‌లో మరో 10 లాంగ్‌వాల్ ఫేస్ యంత్రాలను ప్రవేశపెడుతున్నారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి, విజయవాడ)

ఓపెన్ కాస్ట్ మైనింగ్..



లాంగ్‌వాల్ ఫేస్ యంత్రం.

దినఫలం

21-9-1985 శనివారం - శకః సం: 1907 - భాద్రపదం - 30

* మేషం: ఏవని చేసిన మీ యోచన విధానం ప్రశంసనీయం. పాటివారిరోటిని ఎదుర్కొని విలువదగలుగుతారు. అప్రయత్నంగా ధనదాయముంటుందేమో!
* వృషభం: నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడటం, ఆశించిన విధంగా ధనదాయం లభ్యంకావటం. కావిపారి చెడు కొంత తగ్గుముఖం పట్టటం గమనింపదగిన అంశాలు.
* మిథునం: ఈ దినం మీ వ్యాపార విషయంలో అధికానుకూల్యత ఏర్పడగల సంకేతం ఏదో ఏర్పడనున్నది. లాభసాటి బేరాలు తగులుతాయి.
* కర్కాటకం: రాజకీయంగా మీకు శ్రమ తప్ప మరేమీ మిగలదు. సాటివారి మూలంగా అనవసర వ్యయానికి మీద గురి కాగలగుతారు. విచిత్ర వస్తు సేకరణకు అవకాశం.
* సింహం: దూరప్రాంతాలకు ఈదినం చాలమంది ప్రయాణం కట్టనున్నారు అది వ్యాపార నిమిత్తమైతే సాగించండి. వ్యవహారం ఏదయినా పరిష్కారం కావలసినదుంటే దినాంతానికి అనుకూలం.
* కన్య: కాలక్షేపంగా చెప్పించే ఒకానొక విషయం ఈదినం సముచితంగా సామకూలం కాగలదు. విద్యా విషయంగా మీకు పెంపు చెప్పదగిన దినం.
* తుల: వ్యవహారిత్వ ఉత్తమపథం ప్రాప్తించు అవకాశమున్నది. ఏనాడో విదేశంలో దూరమయిన వ్యక్తి మరలా దావునకు రాగల అవకాశాలున్నాయి.
* వృశ్చికం: ఉత్తమ పదవాయక దినమే. మాటకు విలువ పెరుగుతుంది. పొరుగూరి నుండి రావలసిన వ్యక్తి యిట్లు చేరనున్నాడు. ఆతిథి మర్యాదలు చేయవలసిన దినం
* ధనుస్సు: వ్యక్తిగతంగా మీకు అపకారం జరగదుగాని, కుటుంబ సభ్యులకు ఏదో లోపం ఏర్పడవచ్చు. రాజకీయ మిత్రులనమ్మి శ్రమకు గురి కావలసిందేగాని మార్గాంతరం లేదు.
* మకరం: మీకుగల వ్యవహారాలన్నీ ఒక రేవునకు రాగలదినం, అనుకూల లేకున్నా అపకారం జరుగదు, వైజ్ఞానికంగా మేలైన దినం.
* కుంభం: ఉత్తముల సాహచర్యం అబ్బుతుంది. ఆశించిన దానికన్నా మిన్నగా లాభించే మార్గమున్నది వ్యాపారపరంగా నూతన ప్రయత్నం చేసే అవకాశంగల దినమే
* మీనం: మీపలన ఉపకృతి పొందినవాడు పరిచిత పలకడు మీకు రావలసిన వైజ్ఞానికావకాశాలు యితరులకు దక్కుటం గమనార్హం గ్రహింపండి.

— విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి



వ్యాధులను నయం చేయడానికి విద్యుత్

శరీరంలోని కణజాలం పనిచేసేతీరును అని అక్షరాలను వెలవేర్చే వ్యక్తిని పరిశీలించిన శాస్త్రజ్ఞులు ఆని విద్యుత్ ప్రేరణలద్వారా ఎనిచేస్తాయని కనుగొన్నారు. దీనే జీవ విద్యుత్‌కి (బయోఎలక్ట్రిసిటి) అన్నారు 18వ శతాబ్దంలోనే ఇల్యూగేల్వానీ రెండు లోహపు ముక్కలమధ్య కప్పకాలను సాగదీసి జీవ విద్యుత్తును గుర్తించాడు. అయితే కణాల తమ విధి నిర్వహణలో విద్యుత్తును వినియోగిస్తాయని తెలిసింది మాత్రం ఇటీవలే. కణజాలంలోని విద్యుత్ ప్రవాహాన్ని బయట విద్యుచ్ఛక్తి పాయలో మార్చులు చేసి ఎన్నో అద్భుతాలు సృష్టించేందుకు ఎందరో వైద్యులు కృషి చేస్తున్నారు. విద్యుచ్ఛక్తిని పుట్టించాంది తగిపోయిన అవయవాలను అతికించడం, దెబ్బతిన్న నెమ్ముపాయను బాగుచేయడం, కాన్సర్ కణాలను అదుపులో వుంచడం మొదలైన విషయాలను సాధించవచ్చు న్యూయార్క్‌కు చెందిన డాక్టర్ యాంథనీ బస్టిడ్ అనే ఎముకల వైద్యుడువిద్యుత్తును ఉపయోగించి ఎముకలను అతికించ వచ్చును. ఎముక దెబ్బతిన్న ప్రాంతంలో విద్యుత్ తీగ చుట్టలమండి స్వల్పంగా విద్యుత్తును పంపించి దానిని సాధించాడాయన. కలిగి అవసరంలేదు కాంక్రీట్ రోగులూ దీనివలి ఇష్టపడతారని, శస్త్ర చికిత్స సందర్భంగాని విద్యుత్తుకూడా వైద్య రంగంలో ఒక ఎముక చికిత్సా సాధనంగా మిగిలిపోతుందనీ ఆయనఅభిప్రాయం. త్వరలో నే మనం కూడా వైద్య రంగంలో చికిత్సకోసం విద్యుత్తును వాడుకుందామని ఆశిద్దాం.

—డాక్టర్ వి.వి. బాలకృష్ణ

యుద్ధకాండ

— యామిజాల పద్మనాభస్వామి

127 వ సర్గ

రథకుంజరవాజిభ్యస్తే వశేర్వమహింగణాః
దద్యుశ్చ సం విమానస్థం నరాధిపం మిథాంబరే 34

అందరూ రథాలమీంచి, ఏనుగులమీంచి, గుర్రాలమీంచి దిగి వడపగా భూమిపై నిల్చున్నారు విమానమందున్న రాముణ్ణి చూశారు. గగనమందున్న పోమణ్ణి చూస్తున్నా మనుకున్నారు.

35 — వ్యాగతం: —

ప్రాంజలిర్భరతో భూత్వా ప్రహ్వస్థో రాఘవోన్ముఖః
స్వాగతేన యథార్థేన తతో రామ మహాయశమ్ 35

పరమానందముతో భరతుడు చేతులు మొగిచి రాముడకు ఎదుటగా నిల్చుని అన్నట్టుగా సుఖంగా తిరిగి వచ్చినందుకు అన్నకు నమస్కరించి పలకరించాడు స్వాగత పూర్వకంగా.

మనసా బ్రహ్మణా సృష్టే విమానే భరతాగ్రజః
రరాజ భృశం దీప్తాక్షో వజ్రపాణిర్తి వరః 36

బ్రహ్మ మానసిక సృష్టియైన పుష్పక విమానమునందు అంతలేసి కర్రతో సంతోషకరదుడై ఉన్న రాముడు రెండో యింద్రుడులాగా ఉన్నాడు.

తతో విమానాగ్రగతం ధరతో భ్రాతరం తదా
వవందే ప్రణతోరామం మేదుస్థమివ భాస్కరమ్ 37

తదుపరి విమానమందున్న అన్నకు రామునకు భరతుడు పనియంగా నమస్కరించడం మేదుగిరిపైనున్న సూర్యుణ్ణి ఉపాసకుడు మ్రొక్కునట్టుంది.

తతో రామాభ్యనుజ్ఞాతం తద్విమానం మనుత్తమం
హంసయుక్తం మహావేగం వివేశాథ మహీతలే 38

తదుపరి రాముని అజ్ఞ ననుసరించి అందలొప్పులు సందూపించే ఆ దివ్య విమానం నేలపై అగింది.

[సశేషం]

లేఖలు

తెలిసే ఊరుకుంటున్నారా?

అయ్యా, దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో చిల్లర కొరత ఇంది ఎక్కడా దొరకటం లేదు కాని కొన్ని చిన్న దుకాణాల వాళ్ళు భికిటుల రూపాయికి ఇంత అని కమీషన్ తీసుకుని చిల్లర ఇచ్చే వ్యాపారం లాభసాటిగా చేస్తున్నారు. ఇది ఎక్కడనో కొందరు చిల్లరని తూచి అమ్ముతున్నారు కూడా అది ఇంకా సరాలలోనే

ఇది రాదన్నట్లు కొందరు లోకిను చెలామణి చేస్తున్నారు. చిల్లరకి మారుగా ఇలాగ లోకిను ఎలామణి జరిగేటప్పుడు ఆర్థిక వ్యవస్థకు ఎంతో దెబ్బ. పారిలల్ మానెటరీ సిస్టం ప్రబలి అది అదుపు లేకుండా పోతుంది

ఇంకా ఈ అక్రమములు ప్రభుత్వాధినేతలకు తెలియవా? లేక తెలిసే ఊరుకుంటున్నారా?

బి. శ్రీనివాస్ కేర్ రాజేశ్వరరావు యూ. పాల వయాబొలారం, సికింద్రాబాదు.

మారాలి!

అయ్యా దేశంలో రకుకులు కొందరు తమను పెడ్యూల్ కులాల జాబితాలో చేర్చాలంటూ ప్రభుత్వాన్నిబెదిరిస్తున్నారు ఇలాగా వారి వృత్తిద్వారా ప్రజాసేవలో రాగస్తులు రజకులు. అగ్రవర్ణాలవారి మైలబట్టలు సమయం యింటికి వెళ్ళి కొంటే మోసుకువస్తారు. పెడ్యూల్ కులాల వారియితే వారే మోసుకువచ్చి సమయానికి యిస్తారని మట్టికోరు. అట్టివారిని పెడ్యూల్ కులాల జాబితాలో చేర్చడం దౌర్జన్యం!

యస్ జె మేడిన చెన్నారెడ్డి పేటు, పేంపోగుం పోస్టు. 584240

ఇదేనా పరిష్కారం?

అయ్యా సమస్యల పరిష్కారం సాధనాలుగా శాస్త్రీయ ఉద్యోగంతో, సమస్య పరిష్కారం కావాలనే ఉన్నాదంతో ఉద్యమకారులు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించడమన్నది చరిత్ర చేర్చిన పాఠమే.

కాని సమస్యా పరిష్కారానికి జాతీయ సంపదను సర్వ నాశనం చేసే అధికారం ఉందా? కాంతియుతంగా పరిష్కారంగావట్లయిన, ఉద్యమం తీవ్రతరంచేయవచ్చును. కాని ప్రాంతీయ. వర్గ కక్షలను దృష్టిలో ఉంచుకొని. ప్రభుత్వ సంపదకు నష్టం వాటిల్ల చేయడం దౌర్జన్యమా?

రాజకీయ పక్షాలు అన్ని కలిసి. సమస్యలు సంయుక్తంగా ఏర్పడి. కారణంగా బాధితులకు వచ్చిన సమస్యలు కల్పించవల్సినది రోయి. ఒకరిపై మరొకరు అభియోగాలన్నవి చేసుకొంటూ వారికి సరైన న్యాయం జరగకపోవడం వలనే. వాడు తమ కనీసావసరాల కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం జరిగింది

సుమారు 9 లక్షల రూపాయల విలువగల ప్రభుత్వ ఆస్తిని నాశనం చేయడం దౌర్జన్యంకాదు. అందునా అభివృద్ధిలో అగ్రగామిగా రాష్ట్రంలో రెండవస్థానం ఆక్రమిస్తున్న, నాగార్జున విశ్వవిద్యాలయము దు అన్న దగ్ధంకావడం లోనసియం.

ఇప్పటికైనా అన్ని పార్టీలు కలిసి వారి కనీసావసరాలకు తగిన పరిష్కారం కావించవల్సి ఉన్నది.

బి.వేంక్ దేవరపల్లి. 534313.

చీరెల మజూరీలు

అయ్యా ఈ సంవత్సరము మన రాష్ట్ర ప్రభుత్వము 40 లక్షల జనతా చీరెలు పబ్లిక్ పంపిణీ కు కేంద్ర పథకం అందచేయు సంకల్పముతో రాష్ట్రములోని అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘములు విధిగా జనతా చీరెలు, దోవతులు ఉత్పత్తి చేయవలసినదిగా ఉత్తర్వు జారీచేసింది. జనతా చీరల ఉత్పత్తిచేయుటకు యివ్వవలసిన మజూరీలు నేతకారి కరలను ప్రభుత్వము నిర్ణయించి రాష్ట్రములోని ఆప్కో సంస్థద్వారా వసూలుచేసింది.

1984 జూలై నెలలో రాష్ట్ర ప్రభుత్వము చే ప్రకటించబడిన చేనేత కనీస వేతనముల చట్టము ప్రకారము 6 చీరెల సాగుకు 16 రూపాయల మజూరీ యివ్వవలసి యుండగా ప్రస్తుతము కేవలము 6 రూపాయలు మాత్రమే యివ్వటకు నిర్ణయము చేయబడినది. అనగా చీరె 13 4 రూపాయలు తక్కువగా మజూరీ నిర్ణయించుట జరిగినది. రాష్ట్ర ప్రభుత్వమే కనీస వేతనము చట్టమునకు భిన్నముగా తక్కువ మజూరీలను నిర్ణయించినది. నిత్య జీవితావసరాల పదుపుల ధరలు పెరిగి దాదాపాలు మజూరీలతో అనేక యిబ్బందులకు లోనగుచున్న చేనేతవారికి కనీస వేతనములను ప్రభుత్వమే అమలుజరుపకపోవుట మిక్కిలి గర్హనీయము

శంగిరెడ్డి శేషయ్య. చీరల చేనేత సహకార సంఘము కార్యదర్శి. చీరాల.

కృతజ్ఞతలు

అయ్యా శ్రీలంక బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ అనియోపేదా విభాగం దిన 9-9-85 నాడు మధ్యాహ్నం 8 గంటల నుండి 8-15 వరకు ప్రసారం చేసిన "చిత్రమాల" కార్యక్రమంలో తెలుగు వారికి సుపరిచితమయిన మీనాక్షి అక్కయ్య శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆమె శ్రీ కృష్ణ పరమాత్ముని గురించి శ్రీ రామచంద్రుని గురించి చాలా బాగా వర్ణించి చెప్పారు. ముఖ్యంగా శ్రీ కృష్ణుని గురించి ఆమె పదిన తమిళ పద్యంలో పూర్తిగా భక్తిభావం నిండియున్నది. ఆ పద్యానికి ఆమె స్వంతం తెలుగు అనువాదం కూడా బాగున్నది. ఇటువంటి మంచి అధ్యాత్మిక కార్యక్రమంగా దాని చిత్రమాలను ప్రసారం చేసినందుకు మీనాక్షి అక్కయ్యకు, శ్రీలంక బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ అనియోపేదా విభాగం వారికి మా కృతజ్ఞతలు.

పి.పి.సి.పి.పి.పి. కేర్ యం. యస్. ఆర్. పిగర్స్. కొంపల్లి-583845

సమానత్వంలో హెచ్చుతగ్గులు!

నైరోబీలో జరిగిన మొదటి ఎదిరోజులు కొందరు వ్యక్తులు అపోహలపై శేరిపోతుంటారు అప్పుడు అమెరికన్ కాపిటలిస్టుల పైభరిలో వారికి పీరికి పార్టీ లిచ్చేస్తారు, దర్జా వెలిగిస్తారు. విలాసంగా బడ్జు చేస్తారు. ఆ తర్వాత పదిరోజులపాటు జేబులో డబ్బు దాసనందువల్ల పోవరిస్టు భావాలు పెరుగుతై. దేశసంపదని ప్రజలందరికీ న్యాయంగా పంపిణీ చేస్తే బాగుంటుందని ప్రకటించి మీద లెక్కిస్తారు. ఇలాంటి వ్యక్తి, నెలరోజుల పదిరోజులలోనూ డబ్బులకు గిడగిడ ఎక్కువై, కమ్యూనిస్టు భావాలకు లోనౌతాడు. భావలో కాఠిన్యం ఎక్కువ కాబోచ్చుతుంది. దక్షిణల్ని ఎంచేసినా పాపం లేదంటాడు. అంతర్జాతీయ సామ్యవాదాన్నే అంతం చేయాలంటాడు.

ఆ నెలకు ముప్పైఒక్క రోజులుంటే, నెల చివరిరోజున అతడి పరిస్థితి చెప్పనక్కర్లేదు. జేబుదులు కూడా పట్టిన కారణంచేత అనాటి కాఫీ పలహారాలోనం స్నేహితుల గుంపు మధ్యకు వెళ్ళి కూచుంటాడు. ఆ చివరిరోజున అతడి ధోరణి యావత్తూ అనార్కిస్టుగా కనిపిస్తుంది. ఈ సమాజంలోని అసమానత్వాలను కూకటి వ్రేళ్ళతో పెకికి వేయాలంటాడు. కనిపించిందంతా ధ్వంసం చేయాలంటాడు. ఆ మర్నాడు చేతిలో జీతం దాపు పడగానే అంతకుముందు ప్రకటించిన భావావేశమంతా అగ్గి. మళ్ళీ కోట జరదాపాడు దిగింది కాపిటలిస్టులాగా తృప్తిగా పవ్వుతూ వుంటాడు.

'ఇప్పుడాపార్టీ వదులుతున్నాను'

ఒక పార్టీకుడి వద్ద బిల్లర్ ఒకడుండేవాడు. అతడు ప్రతి శుక్రవారం యజమాని అనుమతిపొంది నగర కమ్యూనిస్టు మీటింగుకు శ్రద్ధగా వెళ్ళి తిరిగొస్తుండేవాడు. కొన్ని మాసాలు గడిచిం తర్వాత, బిల్లర్ అనుమతి అడిగే శుక్రవారం వచ్చినప్పటికీ అతను తనవద్దకు రాకపోవడం గమనించి అతడి యజమాని, "ఏమి, ఇవాళ మీటింగుకు వెళ్తున్నట్లు లేదే" అని అడిగాడట. "వెళ్లటం లేదండి. రోయిలపాటి మీటింగుకు వెళ్ళినప్పుడు మన ప్రాన్సుదేశ సంపదని మన అధికారు కనిపామంగా పంచితే మనిషి ఉక్కించిన నెలకు ఏడువందల ఎనభై తొమ్మిది ప్రాంకులు మట్టుకవని తిరిగి ప్రసంగిస్తూ అన్నాడు దానెం జీతం ఎవరి మీద వందల ప్రాంకులైనప్పుడు నేను ఆ పార్టీలో వుండడం అనవసరమనిపించింది. అందువల్ల మానేశాను" అని సమాధానమిచ్చాడట!

'మరీ అంత సమానత్వమే?'

పూర్వం ఇంగ్లాండు దేశంలో కాదరిన్ మికాలే అనే ప్రసిద్ధి చరిత్ర రచయిత వుండేది. సాంఘిక సమానత్వం గురించి అవిడ చాలా ఆవేశపడుతుండేది. పదిమంది మేధావులు తన ఇంట డిన్నర్‌కు కూచున్న వేళల్లో తన విశ్వాసాన్ని గట్టిగా ప్రకటిస్తుండేది. అనాటి మహారచయిత, ప్రసిద్ధ నవలాకర్త అయిన డాక్టర్ జాన్సన్, డిన్నర్ వద్ద అవిడ చేసిన వూపైన ప్రసంగం విని మొహం సీరియస్‌గా పెట్టి, "అమ్మా, మీ ప్రసంగం నన్ను వొట్టిగా మార్చేసింది. మీ వాదన నాకు చాలా సహేతుకంగా కనిపిస్తున్నది. మనుషులందరూ సమానమే కాబట్టి అందర్నీ ఒకటిగా చూడాలనే మీ అభిప్రాయమే నా అభిప్రాయం కూడాను. ఈ మాటలు నేను హృదయపూర్వకంగా అంటున్నానని విశ్వసించండి. ఇప్పటికిప్పుడే ఒక సూచన చేస్తున్నాను.

ఇక్కడవున్న మీ పరిచారికకు చాలా మర్యాదస్తుడు, నమ్మదైనవాడు. పెద్ద మనిషి. ఇతను మనతో బాటు ఈ డైనింగ్ టేబిల్‌వద్ద కూచొని భోజనం చేయాలని నా ఆకాంక్ష" అన్నాడు.

డాక్టర్ జాన్సన్ చేసిన ఈ ప్రతిపాదనను కాదరిన్ మికాలే ఆగ్రహంతో తిరస్కరించింది. జాన్సన్ లోలోన నవ్వుకొని ఆ తర్వాత తన అంతరంగికులతో మాట్లాడుతూ "అందర్నీ సమానం చేయాలనే అవిడ వాదిస్తే ఎంత అసంబద్ధమైనదో ఆ రోజున అవిడకూ తెలియజేశాను. అనాటిమంది వేసంటే అవిడకంత కిస్టేదికాదు, అందరూ సమానమేనని సిద్ధాంతీకరించి ఈ ప్రబుద్ధులు తమకన్నా పైస్థాయిలో వున్న వారితో కూడా సమానమవాలని కోరుకుంటూరోగానీ తమ క్రింది వర్గాలవారితో కూడా సమానంగా వ్యవహరించడానికి అంగీకరించరని".

—నీలంరాజు లక్ష్మీప్రసాద్

చలపతి-గణపతి



జిల్లెళ్ళమూడి అమ్మ ప్రేమార్చన ఉత్సవాలు

మాతృశ్రీ అధ్యయన పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మూడు రోజుల పాటు జరిగిన జిల్లెళ్ళమూడి అమ్మ ప్రేమార్చన ఉత్సవాలు పట్టణంలోని అమెత భక్తులకు తన్మయానందం కల్గించాయి. అమ్మ భగవదవతారమని ఉత్సవాలను ప్రారంభిస్తూ మహారాష్ట్ర గవర్నర్ శ్రీ కొన ప్రభాకర రావు విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. జిల్లెళ్ళమూడిలో జరుగుతున్న సేవాకార్యక్రమాలు అందరికీ ఆదర్శ ప్రాయమని అన్నారు.

అమ్మ, ప్రేమ వేదగానని, అమ్మ ప్రేమ ప్రేమే అమ్మ అని అధ్యక్షత వహించిన శ్రీశ్రీశ్రీ అక్కణ యతీంద్రులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కొండముది రామకృష్ణ రచన "అనసూయ కళ్యాణం" బాలకాన్ని శ్రీ ప్రభాకరరావు ఆవిష్కరించగా, ప్రముఖ జర్నలిస్ట్ శ్రీ భాస్కరి వెంకటేశ్వరరావు పుస్తక సమీక్ష కావించారు.

విశ్వజనని పరిషత్ కార్యదర్శి శ్రీ ఎం. దినకర్, మాతృశ్రీ అధ్యయన పరిషత్ కార్యదర్శి శ్రీ పల్లాడు జగన్నాథరావు తమ తమ నివేదికలను సమర్పించగా సూపర్ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎం.ఎస్.ఆర్, ఆంజనేయులు వందన సమర్పణ చేశారు అధ్యయన పరిషత్ గౌరవాధ్యక్షులు డా॥ ప్రసాదరాయ కులపతి కార్యక్రమాలను నిర్వహించారు.

అమ్మ సంఘ సంస్కర్త

అమ్మ గొప్ప సంఘ సంస్కర్త అని మొదటి రోజు సాయంత్రం జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ మాజీ మంత్రి శ్రీమతి పన్నవనేని రాజకుమారి అన్నారు. ప్రముఖ న్యాయవాది శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అధ్యక్షత వహించగా, శ్రీ మాజేటి వి. ఆర్. కె. ముత్యాలు అమ్మకు పుష్పాంజలి సమర్పించారు. శ్రీ వి. శ్రీరామచంద్రమూర్తి అమ్మ సూక్తం పఠించారు.

తాను అమ్మ ప్రేమకు అర్హుణ్ణి, తన అన్వేషణ జిల్లెళ్ళమూడిలో ఆగిపోయిన వైనాన్ని శ్రీ జేమ్స్ కాంపియన్ వివరించారు. ప్రముఖ తత్త్వవేత్త శ్రీ ఇంపాలూరి పాండురంగారావు అమ్మలోని విశ్వజనీనత, విశ్వజనని తత్త్వములను వివరించారు. సృష్టి-స్థితి-లయలపై అమ్మ తన్న అధికారాన్ని శ్రీ రాచర్ల లక్ష్మీనారాయణ వివరించారు. బాలానందం భావాలలో శ్రీ బి కె విశ్వేశ్వరరావు నిర్వహించిన "మాతృ వందనం" నృత్యాలు ఎల్లరనూ అకట్టుకొన్నవి. శ్రీ పి. వెంకయ్య వందన సమర్పణ చేశారు.

రెండో రోజు ఉదయం జరిగిన కార్యక్రమంలో జిల్లెళ్ళమూడిలోని అందరిలో అభివృద్ధి గురించిన అలోచనలను ప్రేక్షకులు వివరించారు. సాయంత్రం జరిగిన సభకు ప్రముఖ న్యాయవాది శ్రీ మాదవ పెద్ది రాధాకృష్ణమూర్తి అధ్యక్షతవహించగా, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఆర్. సుందర్ అమ్మకు పుష్పాంజలి సమర్పించారు.

అమ్మలోని దివ్యత్వం— అతిమానవ తత్త్వంలను శ్రీ తంగిరాల శేషగిరి వివరించగా అమ్మ ప్రభావిత ఉష్టాదార సంపన్నులైన తన కుటుంబ సభ్యులు విశ్వ కుటుంబంలో సభ్యులైన తల్లి శ్రీ ఎస్. సన్నాంజనేయులు వివరించారు.

సాహిత్య సామ్రాజ్యం

నాటిరాత్రి జరిగిన "విశ్వజనీనసాహిత్య సామ్రాజ్యం" అనే సాహిత్య కార్యక్రమమును బ్రహ్మగా డా॥ ప్రసాదరాయకులపతి అతి సమర్థతతో, సమన్వయ తత్పరతతో విజయవంతంగా నిర్వహించారు. బాలీకిగా శ్రీ కోగంటి సీతారామబాబ్జీలు వ్యవహరించి తమ కావ్యంలో భక్తివి, ధర్మాన్ని ఎలా ప్రతిపాదించినదీ వివరించారు.

భారత భాగవత, అష్టాదశ పురాణాలలో భక్తివి, ధర్మాన్నీ ఎలా ప్రతిపాదించారో వ్యాసమహర్షిగా వ్యవహరించిన శ్రీ ఏలూరిపాటి అనంతరామయ్య తెలిపారు

తన కావ్యాలలో రామాయణ పాత్రలను దర్శన విధిని గురించి కాళిదాస మహాకవిగా వ్యవహరించిన శ్రీ మల్లాప్రగడ శ్రీ రంగారావు పేర్కొన్నారు.

"జాడుదు విలువమ్మ గిరిజా! వతి కాదనదీ..." అనే సమస్యను "వీర శైవ పూజాదులు విత్తురమ్మ గిరిజా..." అని పూరించి వేమలవాడ భీమ కవిగా వ్యవహరించిన శ్రీ పి.ఎస్.ఆర్. ఆంజనేయ ప్రసాద్ పలికులను అకట్టుకున్నారు.

పెద్దన్నగా శ్రీ అన్నపర్తి సీతారామాంజనేయులు, డాక్టర్ శతకం ప్రాసిన గోపన్నగా శ్రీ బృందావనం రంగాబాయ్యలు, భక్త కవయిత్రి మొల్లగా శ్రీమతి ఎం వి. సత్యవతి వ్యవహరించి, సమస్యలను చమత్కారంగా పూరించి తమ ప్రతిభను వ్యక్తం చేశారు.

అమ్మలో మాతృత్వ దీప్తి

అమ్మలో మాతృత్వ దీప్తి ప్రతి దిన్న అంశంలో సూ వ్యక్తమయ్యేదని వివరిస్తూ కార్యక్రమంలో ప్రసంగిస్తూ శ్రీమతి యు. కరిలక్ష్మి అమెకు వందనం కావించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. వెంకటరత్నం అధ్యక్షత వహించగా, శ్రీ కొండముది రామమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీ ఏకా రాజేశ్వరరావు అమ్మకు పుష్పాంజలి సమర్పించగా శ్రీ రామరాజు కృష్ణమూర్తి అమ్మ సూక్తి పఠించారు.

వివిధ సందర్భాలలో తాను తీసిన రెండు వందలకు అమ్మ ధారావిత్రాలతో డా॥ పొట్టూరి సుబ్బారావు ఒక ప్రదర్శనను నిర్వహించారు. అమ్మ జీవితంలోని కొన్ని ఘట్టాలను శ్రీ అవదూతేంద్ర సరస్వతి ముకాలినయంతో ప్రదర్శించారు. శ్రీ ఎం. పూర్ణచంద్రరావు వందనసమర్పణ చేశారు.

మూడు రోజులూ ఉదయం అమ్మ నామ సంకీర్తన, అమ్మ పై తీసిన వీడియో చిత్రాల ప్రదర్శన జరిగాయి. సాయంత్రం అమ్మపై శ్రీ రావూరి ప్రజేష్, శ్రీమతి ఎల్. విజయ పాడిన పాటలు తన్మయం గావించాయి.

—చలసాని నరేంద్ర

రెండు రూపాయల సారా పథకం అమలుచేస్తే...

మ్యాపేట, సెప్టెంబరు 20: ఈ నెల 15 తేదీన మ్యాపేటలో రవాణా మంత్రి పుచ్చలపల్లి సుందరయ్య తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో జాలూకా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ కాకి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఇటీవల జరిగిన పారాయి వేలంపాటలో పూర్వంలాగే పెద్దకాంట్రాక్టర్లే లాభం పొందారని, గ్రూపు వేలం పద్ధతి తొలగించి దీనివలనికి లాభం జేకూర్చేందుకు వీలుగా ఏ గ్రామానికాగ్రామం వేలంపాట పెట్టాలన్నాడు. బలవంతుడే ఈ వేలంపాటలో గ్రామాలకు గ్రామాలు ఎక్కువరేటుకు పెంచి పట్టుకోగలడాడు ఇప్పుడు గ్రామాలలో పూర్వంకన్నా పారాయిరేటు అధికంగా పెడుగుతుందని దీనితో ప్రజల్లో తెలుగుదేశం ప్రభుత్వం పట్ల తీవ్రమైనఅసంతృప్తి పెరిగిందన్నాడు. ప్రభుత్వ అధికారులలో మున్నెన్నడు లేనంత లంచగొండితనం, అవినీతి పెరిగిందని, దీనివల్ల సామాన్య మానవుడు, ముఖ్యంగా రైతులు బాగా దెబ్బతింటున్నారని, మ్యాపేటలోని ప్రభుత్వ ఆఫీసులలో పైపలు ఇవ్వందే ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయడం లేదు, ఇచ్చినా ఆఫీసుచుట్టు తిప్పుకుంటు తిప్పులు పెడుతున్నారని ఆయన సుంకిగారికి చెప్పాడు. వెంటనే వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరాడు. ఇక్కడి ప్రభుత్వ ఉద్యోగులపై అవినీతి దోరకకాక వారి ద్వారా దర్యాప్తు జరిపి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ వెంకటరెడ్డి కోరాడు.

తర్వాత పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ కాకి చంద్రారెడ్డిమాట్లాడుతూ ఇప్పుడు ప్రజలలో పారాయి నిత్యావసర వస్తువుగా మారిందని, ప్రజలకు రెండు రూపాయల నియ్యం, జనతా వస్త్రాలు పంపిణీ రద్దుచేసి, దాటిస్థానే "రెండు రూపాయలకు మూడు గ్రాముల పారాయి" పొట్లం (పార ప్యాకెట్లు) ప్రజలకు మన తెలుగుదేశం ప్రభుత్వం సరఫరా చేయాలి ఈ విధంగా చౌకగా పారాయి అమ్మితే గనిగిశే మన తెలుగు దేశం ప్రభుత్వం ఇంకా మూడు సర్యాయాలు అంటే నిధి హేసు ఎంపత్సరాలు ఏ ఆటంకంలేకుండా ఎలుతుంది. తమక వెంటనే "చౌకరకపు పారాయి విక్రయం" పద్ధతి ప్రవేశపెట్టాలని శ్రీ చంద్రారెడ్డి మంత్రి శ్రీ కుందూరు జానారెడ్డిని కోరాడు. (క)

శాసనసభ్యుల మధ్య పచ్చగడ్డి వివాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 20: తెనాలి డివిజన్‌లోని కొల్లూరు గ్రామంలో వంతాయితీ పచ్చగడ్డి కొరకై నిర్వహించిన వేలం ఇక్కడి పల్లా ప్రజాకాకా బోర్డులో శాసనసభ్యుల మధ్య వివాదానికి దారితీసింది. దీనికి అధ్యక్షత వహించిన ఆరోగ్యశాఖ మంత్రి డా॥ ఎం.ఎస్.ఎస్. కొటేశ్వరరావు తోడ్పాటు చేసుకొని మొత్తం వివాదాన్ని జిల్లా కలెక్టరు దర్యాప్తు జరిపి, తగు చర్య తీసుకోగలరని హామీ ఇవ్వవలసి వచ్చింది.

కొలాని మాజీ మంత్రి, తెనాలి శాసన సభ్యులు శ్రీ అన్నాబత్తుని సత్యనారాయణ ఈ అంశాన్ని విస్తరిస్తూ, కొల్లూరులో పచ్చగడ్డి వేలం పాటలో ఎక్కువ ధరకు పాడిన రైతుకు వెంకటాపురపన్నప్పటికీ పచ్చగడ్డి ఇవ్వచెప్పబడిని. కనీసం డిపాజిట్ మొత్తాన్ని తిరిగి ఇవ్వలేదని, మధ్యలో గడ్డి ఎండిపోతున్నదని విమర్శించాడు.

పాట జరిగిన మాట వాస్తవమేనని, అయితే ఆ పాటను పంచాయితీ ఆమోదించవలసి ఉన్నదని, ఈ లోగా మరో వ్యక్తి ఎక్కువ మొత్తానికి పాట పాడటానికి ముందుకొస్తే పంచాయితీ అధికారం పెడుగుతుందని తిరిగిపాటకు విర్చలాలదారని దుగ్గిరాల శాసనసభ్యుడు శ్రీ అలపాటి రమారావు తెలిపాడు. ఈలోగా జిల్లా పంచాయితీ అధికారి క్రొత్తపాటను ఖరారవలదని, మొదట పాట పాడిన వారికే గడ్డి ఇవ్వాలని ఎక్కపాతంగా ఆదేశం ఇచ్చారని ఆరోపించాడు.

గ్రామాలలో వెంకాటివ వ్యక్తిగత రాజకీయాల వల్లనే తిరిగి పాట జరిపాలని విర్చలాలదారని పొన్నూరు శాసనసభ్యుడు శ్రీ డి.వీరయ్యచౌదరివిమర్శించాడు. అంతకు ముందు పంచవత్సరంకన్నా ఎక్కువకు పాడినప్పుడు తిరిగి పాట పాడవలసిన అవసరం ఎమిటని ప్రశ్నించాడు. మొదట జరిగిన వేలం అంగీకరించకపోవడానికి పంచాయితీ తగు కారణాలు తెలపవలదన్నాడు.

గతంలో అవకతవకలతో పాటలు నిర్వహించబట్టి, ఈ పంచవత్సరమునైనా పంచాయితీకి ఎక్కువ ఆదాయం సంపాదించాలని తిరిగి పాటను నిర్వహించాలను కొన్నారని శ్రీ దర్శారావు తెలిపాడు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌కలువా తెలియకుండా జిల్లా పంచాయితీ అధికారి పక్షపాతంతో వ్యవహరించారని ఆరోపించాడు.

మొదట పాట జరిగిన కొద్ది గంటలలోగా నిబంధనల ప్రకారం ఎక్కువ మొత్తం పాటకు ఎవ్వరూ ముందుకు రాలేదని, ఆదురోజుల తర్వాత పద్నాలుగు పంచాయితీ అధికారి తెలుపగానే ఇందులో అన్యాయం జరుగుతున్నట్లు విదితమవుతున్నదని శ్రీ అన్నాత్తుడు అన్నాడు.

ఈ విషయంలో కలెక్టర్ దర్యాప్తు జరిపి తగు నిర్ణయం తీసికోగలరని మంత్రి డా॥ కోటేశ్వరరావు హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

విద్యార్థి నిజాయితీ

విజయవాడ, సెప్టెంబరు 20: ఇక్కడ సామ్రాట్ టూర్స్ సంస్థకు చెందిన శ్రీ టి. రవి అనే యువకుడు కాశేశ్వరరావు మార్కెట్ ప్రాంతంలో రు 401లు పడిపోయాడు. రు 850లు చిక్కువున్న ఒక కవరును స్కూటరు పై పోతూ పోగొట్టుకొనగా, అక్కడి ట్రాఫిక్ డ్యూటీలో వహాయ పడుతున్న కె.బి.ఎన్. కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థి శ్రీ ఎం. డి. సాంబశివరావు దానిని చూసి ఆ కవరును ఎస్ పి. వ్యాన్‌కు వప్పగించాడు.

ఆ కవరు దాని కాలాకు వ్యక్తికి అందచేయబడింది. విద్యార్థి నిజాయితీని శ్రీ వ్యాన్ అభినందిస్తూ రు. 100 లు బహుమతి ప్రకటించాడు.

దైవభక్తిగలవారినే ధర్మకర్తలుగా నియమించండి

శ్రీశైలం, సెప్టెంబరు 20: హిందూ మతాభిమానులతోపాటు దైవభక్తిగలవారినే దేవాలయాల ధర్మకర్తలుగా నియమించాలని రాష్ట్ర విశ్వహిందూ పరిషత్తు నాయకులు శ్రీ రామమోహనరావు, శ్రీ ఎం.డి. పై. రామమూర్తి, దేవాదాయశాఖమంత్రి శ్రీ యతిరాజారావుకు శ్రీశైలంలో మారించారు. ధర్మకర్తల మండలిలో రాజకీయ నాయకులకు స్థానం కల్పించరాదని వారు కోరారు. దేవాలయాల నిర్వహణ, భూదేవ నైవేద్యాదులను సక్రమంగా జరిగేట్లు చూడాలన్నారు. ఈ మేరకు మంత్రి అధికారులను ఆదేశించాలన్నారు.

నాగలూటి వీరభద్రస్వామి ఆలయాన్ని పునరుద్ధరించాలని పరిషత్తు నాయకులు మంత్రిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ కామన్ గుడ్ నిధి నుంచి యిందుకోసం నిధులు మంజూరుచేయాలని అభ్యర్థించారు తిరుమల తిరుపతి దేవస్థానం సహాయం కూడా తీసుకోవాలన్నారు. శ్రీశైల దేవస్థానం వారికి ఈ ఆలయ నిర్వహణ బాధ్యతను అప్పగించాలన్నారు.

శ్రీశైల క్షేత్రంలో నిర్మిస్తున్న భక్త మతి శివాజీ స్మారక చిహ్నానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని మంత్రిని కోరారు. నిర్మాణ దశలో వున్న ఈ స్మారకచిహ్నాన్ని సందర్శించిన మంత్రులు శ్రీ యతి రాజారావు, శ్రీ కె. ఇ. కృష్ణమూర్తికి శ్రీ రామమోహనరావు, శ్రీ రామమూర్తి స్వాగతం చెప్పారు.

జర్నలిస్టు సూచన

శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలిలో పత్రికలవారికి స్థానం కల్పించాలని జర్నలిస్టు శ్రీ మదుర భాస్కరం మంత్రిమణ్యాలకు శ్రీ యతి రాజారావుకు సూచించాడు.

దేవస్థానానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటుచేసినప్పటినుంచి మండలిలో ఒక పత్రికా సంపాదకుడినిగాని, జర్నలిస్టును గాని నియమించే ఆచారం వుంది. ప్రస్తుత మండలిలో వీరెవరూ లేరు. ఈ కొరతి పూరించాల్సిన అవసరతను శ్రీ మధ్రమణ్యశర్మ ఉద్ధరించారు. శ్రీశైల దేవస్థానం అత్మకూడలో వున్నందువల్ల ఈ కాలాకాకు చెందిన జర్నలిస్టులే ధర్మకర్తల మండలికి ఎంపికచేయాలని కోరారు. (కం)

సింగనమలలో జూనియర్ కాలేజి ఎందుకు పెట్టినట్లు?

అనంతపురం, సెప్టెంబరు 20: సింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల విద్యార్థులు ఆందోళనకు పూనుకోవలసివస్తుందని జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షులు పి. శివాజీ, సింగనమల ఎ. ఐ. యస్. యస్. నాయకుడు విజయభాస్కర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

1984వ సంవత్సరం డిసెంబరులో విద్యార్థుల వత్తిడి మేరకు సింగనమలలో జూనియర్ కళాశాల ప్రారంభించారు. వచ్చే నెలలో విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలు వ్రాయబోతున్నారు. ఐతే ఇంతవరకు సింగనమల కళాశాలలో ఇంగ్లీషు లెక్చరర్‌ను అపాయింటు చేయలేదు. సంవత్సరకాలం లెక్చరర్ లేకపోవడంవల్ల ఇంగ్లీషులో పాఠాలుపూర్తిగా జరగలేదు. దీని కారణంగా ఇంగ్లీషులో అనేకమంది విద్యార్థులు తప్పిపోయే పరిస్థితి ఏర్పడింది.

ఈ విద్యాసంవత్సరంలో యం. పి. సి. జె. పి. సి. పేపర్లు క్రొత్తగా ప్రారంభించారు. జూలై నెలలో ఈ మిగిలిన కోర్సులతోపాటు టీటికి అడ్మిషన్లు జరిగాయి, అలాగే ఒక సైన్సు లెక్చరర్ లేకపోవడంతో ఈ విద్యార్థులు పేరుకు మాత్రం తరగతికి వచ్చిపోతున్నారు. తెలుగులెక్చరరు తప్ప ఇంగ్లీషు లెక్చరరు సైన్సు లెక్చరర్ల లెక్చరర్లు లేకపోవడంతో వీరికి తరగతులే జరగడంలేదు. ఈ విధంగా పరిస్థితులు ఉన్నప్పుడు విద్యార్థులు ఎంత చదువుకోగలరు? కళాశాలలు ప్రారంభించడంవరకే ప్రభుత్వం తన బాధ్యత తీరిపోయినట్లు భావిస్తే విద్యార్థులకు ఆందోళన తప్ప మరొక మార్గంలేదు. స్థానిక యం. యల్. ఎ. ఇతరులు ప్రభుత్వముపై వత్తిడితెచ్చి విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాల్సిందిగా వారు తమ విజ్ఞప్తి చేశారు. (వి)

రేపే ప్రారంభం!

కత్తి గ్లూకోజ్ అమ్మినందేరానికి శిక్ష

విజయవాడ, సెప్టెంబరు 20: కత్తి గ్లూకోజ్ అమ్మినందేరానికి టి. సత్యనారాయణరావు అనే వ్యాపారికి నగరపాలక మొబైల్ జ్యూడిషియల్ మజిస్ట్రేట్ శ్రీ పి. వెంకటపతి ఆరుమాసాల జైలు శిక్ష వెయ్యిరూపాయలు జరిమానా విధించారు. ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. శివ రామకృష్ణారావు కేసు దర్యాప్తు చేపట్టారు.

విడుదలకుసిద్ధమైన రామరాజ్యంవచ్చింది

తెలుగునాట అనూహ్యమైన సంచలనం రేకెత్తించిన రాజకీయ పరిణామాలను ప్రతిబింబిస్తూ ఒక చక్కని సినోదాత్మక, విప్లవాత్మక చిత్రంగా రూపొందిన జయశ్రీ చిత్రవారి సమకాలీన రాజకీయ చిత్రం "రామరాజ్యం వచ్చింది" అన్నిరకాల ముస్తాబులను సంతరించుకుంటూ విడుదలకు సిద్ధమైంది.

రాజకీయాలు, పదవీ వ్యామోహాలు, పార్టీ కీచులాటలు మనిషిని ఎంత దిగజార్చుతాయో యీ చిత్రం తెలియచేస్తుంది. ప్రజలు గొర్రెలమందకాదు, ఎంతో అలోచన పడలు. ఎన్నికల సమయంలో ఏ పార్టీకి ఎలా లుద్దిచెప్పాలో వస్తాది పగటు మనిషికి బాగా అర్థం అయింది. ఎవరు నిజమైన నాయకులో, ఎవరు స్వార్థపరులో నన్న అంశాన్ని ప్రతిమనిషి వేరెత్తి చూపగలిగినంతగా యిటీవలి కాలంలో ప్రజాస్వామ్యం ఎదిగింది. అన్న పంచల వాత్మక ప్రజాస్వామ్య అంశాలు "రామరాజ్యం వచ్చింది" చిత్రంలోని ముఖ్య కథాంశాలు.

ఈ పెద్దలమని చెప్పుకునే రాజందులు ప్రతిరోజూ సామాన్య మానవుని పీడించుకు తింటూ, ఎన్నికల సమయంలో మాత్రం ఓటడునే దేముడిగా కొలవటం, పార్టీ పిరాయింపు దాడుల విజృంభణలు, ఒక యింట్లోవున్న తండ్రి కొడుకులే రెండు పార్టీలుగా విడిపోవటం యీ చిత్రంలో చిత్రీకరించటం జరిగింది.

హరిజనులకు భూస్వాములు చేస్తున్న అన్యాయాలు వెనుక ఏదయినా అదృశ్య హస్తం వున్నదా? లేక, యిది కేవలం ధనాహంకారం వలన జరుగుతున్న అరాచకమా? అన్న ప్రశ్నకు "రామరాజ్యం వచ్చింది" చిత్రం వాస్తవమైన జవాబును అందజేస్తుంది.

కామెడీ చిత్రాల పరంపరలోని ఎన్నో పెట్లు పైకి ఎదిగి విప్లవాత్మక, ప్రయోజనాత్మక చిత్రాల దర్శకునిగా శ్రీ రేలంగి నరసింహారావు చేస్తున్న ప్రతిభావంతమైన కృషికి యీ చిత్రం మరో నిదర్శనం.

ఎం.ప్రభుమోహన్, గొల్లపూడి మారుతీరావు, సూరన్‌ప్రసాద్, కాంతారావు, రాజ్యలక్ష్మి, రమణమూర్తి, మాడా, బొట్టిప్రసాద్, రవి, ప్రభ, సుందరీబాయి, సమాజ్రత ముఖ్యతారాగణాలు ధరించిన యీ చిత్రానికి సంగీతం: సాలూరి రాజేశ్వరరావు, సంభాషణలు: బొల్లిముంత శివరామకృష్ణ, పాటలు: డాక్టర్ సి. నారాయణరెడ్డి, వెల్లంకి, ఆత్రేయ, ఛాయాగ్రహణం: భాస్కరరావు, ఆసోసియేట్: చిన్న, నిర్వహణ: కె. ఎం. నాయుడు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రేలంగి నరసింహారావు.

అకీపీడుకు చెందిన ప్రముఖ యువ వాణిజ్యవేత్త శ్రీ తుమ్మలపల్లి రామసత్య నారాయణ సమర్పించే యీ చిత్రానికి నిర్మాత శ్రీ బాలాజీ ప్రకాశం. శ్రీ జ్యోతిప్రసాద్ గుప్త అభినందనంతో తయారైన యీ చిత్రాన్ని అక్టోబర్ నెలలో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

—వి. ఆర్.

ఆంధ్రపత్రిక పాఠకులకు హీరో శోభన్‌బాబు సమాధానాలు

గ్లామర్ హీరో నటరూపణ శ్రీ శోభన్‌బాబు "ఆంధ్రపత్రిక" పాఠకులకు సమాధానమివ్వడానికి అంగీకరించారు ఈ సమాధానాలను అదివారం అనుబంధంలో సినిమా పేజీలో, ఎచురిస్తాము. ఉత్తమ ప్రశ్న పంపినవారికి ప్రతి వారం శ్రీ శోభన్‌బాబు కలర్ ఫొటోను వారి ఆటోగ్రాఫ్‌తో పంపిస్తాము. ప్రశ్నలు పంపేవారు "ఆంధ్రపత్రిక పాఠకులంగా హీరో శోభన్ బాబు సమాధానాలు కూపన్"ను జతపరచాలి. కూపన్‌లేని లేఖలను పరిశీలించడం జరగదు. లేఖలపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదని గమనించగలరు. ప్రశ్నలు పంపేవారు తమ పూర్తి చిరునామాను తెలుగులోనే వ్రాయాలి.

ప్రశ్నలను పంపవలసిన చిరునామా:

శోభన్‌బాబు సమాధానాలు, ఆంధ్రపత్రిక, 14-14-21, మల్లికార్జునరావు వీధి, గాంధీనగరం, విజయవాడ-520003.

- సంపాదకుడు.

ఆంధ్రపత్రిక పాఠకులకు
హీరో శోభన్‌బాబు సమాధానాలు - కూపన్

పేరు.....

చిరునామా.....

.....

పిన్‌కోడ్.....

మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలు: మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబరు 20

1986-87 సంవత్సరం నుండి వైద్య ప్రవేశ పరీక్షలను భారత వైద్య మండలి మాత్రమే నిర్వహించాలనీ, ప్రతి వైద్య కళాశాలలో 50శాతం సీట్లు ఇతర రాష్ట్రాలను కేటాయించాలనీ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని గత మే 1న ఒక తీర్పునిచ్చిందనీ, అతీర్పు నుంచి ఆంధ్రప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాలు మినహాయింపు పొందాయని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వర రావు శుక్రవారం ఉదయం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీ ఎం.వి. చౌహాన్ (కమ్యూ) అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ అదనపు సీట్లకు ఎడికానికి సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వుల్ని సుప్రీంకోర్టు అతీర్పు నిచ్చిందనీ, అయితే దరిమిలా సుప్రీంకోర్టు మరో తీర్పు ఇస్తూ ఆంధ్రప్రదేశ్, జమ్మూ కాశ్మీర్‌లకు కూడా తీర్పు వర్తిస్తుందని చెప్పినట్లు పత్రికావార్తలద్వారా తెలిసిందని పేర్కొన్నారు.

సుప్రీం కోర్టు తుదితీర్పు ఇంకా రావలిసివున్నందున ఈ విషయం లోక్ సభకు నివేదించడం సమంజసంకాదని డాక్టర్ కోటేశ్వరరావు వివరించాడు. పరీక్షల నిర్వహణకు సంబంధించి సుప్రీం కోర్టు కొన్ని సూచనలను కూడా చేసిందని మంత్రి తెల్పారు.

దక్కన్ వైద్య కళాశాల

శ్రీయుతులు ఎస్. ఇంద్రసేనారెడ్డి, ఎ. నరేంద్ర, ఎస్. రంగస్వామినాయుడు, బద్దంబాల్‌రెడ్డి, ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వి. శ్రీరాములు అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నలకు డాక్టర్ కోటేశ్వర రావు జవాబిస్తూ అల్ప సంఖ్యాకవర్గాల వారికోసం హైదరాబాద్‌లోని దాదర్ సమీపం ఎడ్యుకేషనల్ ట్రస్టు దక్కన్ వైద్య కళాశాల ఏర్పాటు చేసేందుకు 1984 సెప్టెంబర్ 7న రాష్ట్ర ప్రభుత్వం సూత్ర ప్రాయంగా అంగీకరించిందని తెల్పారు.

క్రిస్టియన్ వైద్య కళాశాలకు అనుమతి యివ్వలేదని మంత్రి చెప్పారు. దక్కన్ వైద్య కళాశాలకు మంజూరు చేసిన అనుమతిని ఎందుకు రద్దు చేయరాదో తెలియజేయవలసిందిగా ఆ కళాశాల యజమాన్యానికి నోటీసు జారీ చేసినట్లు డా. కోటేశ్వరరావు చెప్పారు.

ఈ వైద్య కళాశాల అర్హతయోగ్యం కారని ఉస్మానియా విశ్వవిద్యాలయం సాధ్యాసాధ్య నివేదికలో తెల్పగా ఎందుకు అనుమతి యిచ్చారని శ్రీ ఇంద్రసేనారెడ్డి (టి. డి. పి) ప్రశ్నించారు. క్రిస్టియన్ వైద్య కళాశాల పేరులో శ్రీ అడిమ్స్ అనే వ్యక్తి నిధులు వసూలు చేసి విదేశాలకు వెళ్ళి పోయాడని ఆయన ఆరోపించారు. ఆ వ్యక్తి ఆస్తులు ప్రభుత్వం జప్తు చేయాలని శ్రీ ఇంద్రసేనారెడ్డి, శ్రీ ఎ. నరేంద్ర డిమాండు చేశారు.

దక్కన్ వైద్యకళాశాలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తాత్కాలిక అనుమతి యిచ్చిందని, అందులో గత ఏడాది నూరు మందిని, ఈ ఏడాది 50 మందిని విద్యార్థులను చేర్చుకున్నారని డాక్టర్ కోటేశ్వర రావు చెప్పారు.

క్రిస్టియన్ వైద్యకళాశాలకు నలభై ఏండ్ల అటువంటి కళాశాలకు ప్రభుత్వం అనుమతి యివ్వలేదని, ప్రజలు మోసపోవద్దని ప్రకటనల ద్వారా తెలియజేయడం జరిగిందని మంత్రి చెప్పారు.

శ్రీ అడిమ్స్ ప్రకటించిన క్రైస్తవ వైద్య కళాశాలలో క్రైస్తవులకుగాని, అర్హులవ్వడంగాని ఎటువంటి ప్రమేయం లేదని నామినేటెడ్ సభ్యురాలు శ్రీమతి గాడ్‌ఫ్రే చెప్పారు.

క్రైస్తవ వైద్యకళాశాల గురించి దర్యాప్తు ముగిశాక, అభియోగపత్రం దాఖలు చేస్తామని మంత్రి తెల్పారు.

నవంబరు 1 నుండి బాంకుల ద్వారా పింఛన్ చెల్లింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 20

నెలసరి పింఛన్ నవంబరు 1వ తేదీ నుండి జాతీయం చేయబడిన బాంకుల ద్వారా అందజేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నెలలోని ఆఫీసు పనిచేసే చివరిరోజున చెల్లిస్తారు. మార్చి పింఛన్ ఏప్రిల్ నెలలో ఆఫీసు పనిచేసే మొదటి రోజున చెల్లిస్తాడు. ఇదేముందు దిల్లులో అవసరం లేదు. పింఛన్‌దారుల సేవింగ్స్ కరంట్ అకౌంట్లలో క్రెడిట్ అవుతుంది. స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బాంక్ ఆఫ్ హైదరాబాద్, సిండికేట్ బాంక్, ఇండియన్ బాంక్, యూనియన్ బాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియా రాష్ట్రమంతటా పనిచేస్తున్నాయి. ఇవిగాక జంటనగరాల బాంక్ ఆఫ్ ఇండియా, అలహాబాదు బాంక్, యునైటెడ్ బాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బాంక్ ఉన్నాయి. వీటి ద్వారా పింఛనుదారులు తమ ఖాతాలు ఏర్పాటు చేసుకోవచ్చు.

పింఛన్‌దారులు వారి బాంకుల పేర్లను దరఖాస్తు రూపంలో ట్రెజరీ ఆఫీసుకి కాని, పింఛన్ చెల్లించే అధికారికి గాని తెలియజార్చాలి.

రిటయిర్ కాబోయే వారుకూడా ఈ వివరాలు పై అధికారులకు అందజేస్తే పింఛన్‌తో రావలసిన ఇతర చెల్లింపులకు గూడా వారివారి బాంకులకు అకౌంటెంట్ జనరల్ అధరైజ్ చేస్తారు.

స్వాతంత్ర్య సమరయోధులు, యీ స్కీం కిందకిరాని ఇతర రాష్ట్ర ఉద్యోగులు వారివారి పింఛనులను మనియార్డరుద్వారాకాని, ట్రెజరీకి వెళ్ళి తెచ్చుకోవచ్చు.

తె.దే.హయాంలో హరిజనులపై అత్యాచారాలు పెరిగాయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 20

కారంచేడులో హరిజనులపై పథకం ప్రకారం జరిగిన దాడి రాష్ట్రంలో సుమారు కోటి మంది హరిజనుల హృదయాలను గాయపరిచిందని బి. జె. పి. సభ్యుడు శ్రీ జయపాల్ శాసన సభలో పేర్కొన్నారు.

సాంఘిక సంక్షేమం, మహిళా సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొంటూ కారంచేడు దాడికి కారకులైన నిందితులను పూర్తిగా అరెస్టుచేయలేదని ఆయన విమర్శించాడు. లాగడ హరిజనులపై చెదురు ముదురుగాదాడులు జరిగేవని, అయిన చెప్పాడు. అయితే తెలుగు దేశం పద్నాల్గవ పదిరి కుప్పంలో హరిజనుల లాడవ్వలో పెడుతున్నారని ఆయన తెలిపాడు. అయితే ఒకప్పటి మాదిరిగా గాక హరిజన యువజనులకు ప్రస్తుతం వాయుతత్వం లభిస్తున్నదని ఆయన వివరించాడు.

కాంగ్రెసు(ఐ) సభ్యుడు శ్రీ మసాల ఈరన్న ప్రసంగిస్తూ కోటి 27 లక్షలకు పైగావున్న హరిజనులకు సాంఘిక సంక్షేమశాఖ బడ్జెట్‌లో తనీ పం 14శాతం నిధులను కూడా కేటాయించలేదని విమర్శించాడు. బడ్జెట్‌నుద్దేశించి ఆయన చేసిన ఒక వ్యాఖ్యపట్ల తెలుగుదేశం సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలియజేసి దానిని రికార్డులనుంచి తొలగించాలని కోరారు. అధ్యక్షస్థానంలో ఉన్న శ్రీ ఎస్.వి. సరిసిగాడ్ ఆ వ్యాఖ్యను తొలగించాలని ఆదేశించాడు.

హరిజనులకు రిజర్వేషన్లు పూర్తిగా అమలు జరగడంలేదని వాటిని అచ్చంగా అమలు జరపాలని ఆయన కోరాడు. మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దుచేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా విమర్శిస్తూ దానిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశాడు. కారంచేడు దాడికి కారకులైన వారిని పట్టుతొకపోవడాన్ని ఆయన ఖండించాడు.

తెలుగుదేశం సభ్యుడు శ్రీ ఆదెన్న మాట్లాడుతూ ఒంగోలులో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశాడు. అధికారపార్టీ సభ్యురాలు శ్రీమతి వరదాసరోజ ప్రసంగిస్తూ వ్యవసాయ కూలీలకు, వికలతవులకు ఇచ్చే పింఛన్ల మొత్తాన్ని పెంచాలని కోరాడు. సి.పి.ఐ సభ్యుడు శ్రీ బి. చౌహాన్‌మాట్లాడుతూ హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారి సుద్దరించే విధంగా పద్దులలో పథకాలు లేవని పేర్కొన్నాడు. అధికార పార్టీ సభ్యుడు శ్రీ పి. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ హరిజన, గిరిజనులు దూరప్రాంతాలనుంచి మంచి నీరు తెచ్చుకుంటున్నారని వారికి నివాస ప్రాంతాల సమీపంలోనే పొదుపాయకరిగించాలని కోరాడు. కాంగ్రెసు (ఐ) సభ్యుడు శ్రీ లింగయ్య మాట్లాడుతూ బడ్జెట్‌లో గిరిజనులకు చేసిన కేటాయింపు అన్యాయంగా ఉందని విమర్శించాడు.

సుబ్బారెడ్డి సూచన

హరిజనులపై అత్యాచారాలు, దమనకాండ నివారించేందుకు ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైన ఉన్నదని శాసన సభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె.వి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

శాసనసభలో సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ పద్దులపై శ్రీ సుబ్బారెడ్డి చర్చలో పాల్గొంటూ హరిజనులపై అత్యాచారాలు అళవంతన వరకు ప్రభుత్వంవారి సంక్షేమానికి ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ప్రయోజనం లేదనీ, వారిపై దమనకాండ ఇలాగే కొనసాగితే ప్రమాదకర పరిస్థితి ఏర్పడగలదని హెచ్చరించాడు.

హరిజనులు, గిరిజనుల ఉద్ధరణకు ప్రభుత్వం వెచ్చిస్తున్న మొత్తాలు సక్రమంగా వారికి అందుతోందనడంలో ఆయన సందేహాన్ని వ్యక్తం చేశాడు హరిజనులు, గిరిజనులలో ఆ విద్యను తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన పేర్కొంటూ, హరిజన వాడలలో గ్రంథాలయాలు నెలకొల్పి విద్యా వ్యాప్తికి చర్యలు తీసుకోవాలని సూచించాడు.

ప్రభుత్వం ఇస్తున్న వ్యర్థావ్యపెన్షన్లు అర్హులకు అందడంలేదనీ, వీరికి ఇచ్చే మొత్తాన్ని రూ. 30 నుండి 60 లకు పెంచాలనీ, అదే విధంగా 60 లక్షల పైబడిన వ్యవసాయ కూలీలకు గూడా రూ. 50లకు పెంచాలని ఆయన కోరాడు.

హరిజన, గిరిజన, వెనుకబడినతరగతుల గృహనిర్మాణంలో గల రిజర్వేషన్‌లను సక్రమంగా పాటించడంలేదని శ్రీ రెడ్డి ఆరోపించాడు.

పేదలకు న్యాయసహాయానికి చేసిన కేటాయింపులను పెంచాలని కోరాడు. గిరిజనులు మద్యపానానికి దోపిడీకిగురికాకుండా వారికి సరైన రక్షణ కల్పించాలని కోరాడు.

పుంజుకున్న పంజాబ్ ఎన్నికల ప్రచారం

అమృత్‌సర్, సెప్టెంబరు 20:

పంజాబ్‌లో ఎన్నికలప్రచారం పుంజుకుంటున్నది. అరంభంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కూడా జంకుచూపినా కొన్నాళ్లుగా హింసా దౌర్జన్యాలు లేక పోవడంతో ధైర్యం తెచ్చుకున్నారు.

అకాలీదళ్ అధ్యక్షుడు శ్రీ హర్చంద్ సింగ్ లోంగోవాల్ హత్యచేయబడినపుడు రాష్ట్రమంతా భయ భ్రాంతులకు లోనయింది. ఇప్పుడు ఇది తొలగింది. ప్రజలు పెద్దఎత్తున కార్యకలాపాలకు ఎన్నికల యుద్ధానికి ప్రాముఖ్యత ఇస్తున్నారు. కొద్ది రోజుల క్రితంవరకు కూడా ఎన్నికల ప్రచారంబోసిగ్గల అంటిందడం వరకే పరిమితమై వుంది, ఎక్కడ పడితే అక్కడ ఎన్నికల సభలు జరిపే ధైర్యం ఇప్పుడు కన్పిస్తున్నది.

అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులు తమ ప్రచారానికి పెద్ద సంఖ్యలో ఆటోరిక్షాలు, జీపులు, కార్లు, ట్రాక్టర్లు, ట్రక్కులు వాడుతున్నారు. గ్రామాల్లో వాటి హడావిడి ఎక్కువగా గోచరిస్తున్నది. లౌడ్‌స్పీకర్ల గోలలో గ్రామ ప్రాంతాలు హోరెత్తిపోతున్నాయి.

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ కీ.శే.హర్చంద్ సింగ్ లాంగోవాల్ ప్రసంగాలు కొనసాగిస్తున్నారు. వివిధ పథకాలు ఎక్కువగా ఉంది. గాయకులకు మంచి గిరాకీ వుంది, సిక్కు అమరవీరుల గురించి గానంచేసి ప్రజలను ఉత్తేజితులుగాంచే "రాగి"లో ఎన్నికల ప్రచారపర్వాల్లో కన్పిస్తున్నాయి.

